నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
బుధవారం | 13 మార్చి 2024 | www.navatelangana.com

నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పీటీసీ



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పోలీసు స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ గంగాధర్‌ను మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాచుపల్లి జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రత్నం, బీఆర్ఎస్ యువత నాయకుడు శ్రీకాంత్ చారి, మాము తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను తొలగించిన అధికారులు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని గణపతి కుంటలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వాటిని మున్సిపల్ ,రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు కలిసి వాటిని మంగళవారం తొలగించారు. తహాసిల్దార్ సలీం , మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్లు గణపతి కుంట ఆక్రమణ జరిగిందని, వాటిని తొలగించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. వారి తీర్మానం మేరకు ఇక్కడ పరిశీలించి, గణపతి కుంట ను ఆక్రమించిన వాటిని తొలగించినట్లు తెలిపారు. ప్రజలు ఎవరు కూడా ప్రభుత్వ భూములను ఆక్రమించరాదని, చెరువుల, కుంటల శిఖం భూములను కూడా ఆక్రమించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల, కౌన్సిలర్ లు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అండగా కాంగ్రెస్..

నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల పక్షాన వారికి అండగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించడంతో.. పేదలకు మంచి రోజులు వచ్చాయంటూ జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంచి సంబరాల చేసుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. గడచిన తొమ్మిదేండ్లుగా పటాన్‌చెరు నియోజకవర్గంలో స్థానికులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా హైదరాబాదు పరిసర ప్రాంతాల ప్రజలకు కేటాయించి నియోజకవర్గ ప్రజలకు మొండి చెయ్యి చూపారని ఆరోపించారు. ముఖ్యంగా పటాన్‌చెరు పట్టణంలో చాలామంది పేదలు ఉన్నప్పటికీ వారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రజానాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ఖజానా అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ రూ.22 వేల కోట్లతో నాలుగున్నర లక్షల ఇండ్లు పేదలకు నిర్మించడం హర్షణీయమన్నారు. ఈనెల 17 నాటికి రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకోబోతున్న శుభ సందర్భంగా మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, భారతరత్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కే అతిక్, కుంచాల కిషన్, పాషా, అసిఫ్, జ్యోతి, లక్ష్మి ప్రమీల, రాణి, కళ, వెంకట్‌రావ్, హనుమంతు, సంతోష్, మదు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీ శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

అత్యున్నత విద్యా ప్రమాణాలు అందించడం ద్వారా భావి తరాలను ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని శ్రీ శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణా రెడ్డి అన్నారు. స్థానిక బాలాజీనగర్‌లో ఉన్న శ్రీ శ్లోకా ఇంటర్నేషనల్ పాఠశాల సువిశాల ప్రాంగణంలో మంగళవారం జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తమ పాఠశాలల్లో అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన సీబీఎస్ఈ ప్రకారం విద్యాభ్యాసాన్ని అందిస్తున్నామన్నారు. అధునాతన సాంకేతిక పద్ధతులతో భోదిస్తున్నామని.. విద్యార్థుల్లో పరిజ్ఞానం పెంపొందించే విధంగా ప్రయోగ కేంద్రాన్ని ఉపయోగించి నైపుణ్యం పెంపొందిస్తున్నామన్నారు. పేద ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని పిల్లల పాఠశాల ఫీజులు కూడా అందరికీ అందుబాటులో ఉండే విధంగా నిర్ణయించామన్నారు. క్రీడలు, సాంప్రదాయక, సాంస్కృతిక అంశాలను కూడా విద్యార్థులు నేర్చుకునే వెసులుబాటు కల్పించామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, గ్లోరియస్ హై స్కూల్ కరస్పాండెంట్ సింహాచలం, సెయింట్ జాన్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పరిశ్రమ ప్రమాదాలపై సమగ్ర విచారణ చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కార్యాలయం ఎదుట రేపు ధర్నా

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలోని పరిశ్రమల్లో వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంలో జిల్లా వ్యాప్తంగా మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ప్రమాదంలో గాయపడ్డ కుటుంబాలను ఆదుకోవాలని, కార్మికుల కుటుంబాలకు రక్షణ కల్పించాలన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మార్చి 14న మధ్యాహ్నం 2గంటలకు రామచంద్రపురంలోని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ధర్నాలో కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. రాజయ్య, మాణిక్యం, నాయకులు రమేష్, కృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఐడీఏ కాలనీలో నివాసముంటున్న బీహార్‌కు చెందిన రంజన్ సింగ్(26) గుండె నొప్పితో మృతి చెందాడు. అతనికి ఇక్కడ ఎవరూ బంధువులు లేక పోవడంతో.. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన సొంత డబ్బులతో దగ్గరుండి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఐడీఏ కాలనీ వాసులు ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని చిలేమవిడి గ్రామంలోని చర్చ్ సమీపంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీరోడ్డు పనులను వైస్ ఎంపీపీ మల్లన్న పాటిల్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మహేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో..

సీసీ కెమెరాలు పెట్టొద్దు

- 48 ఏళ్లుగా నిజాయితీగా పనిచేస్తున్న అంగన్వాడీలు
- దొంగలుగా చిత్రీకరించేలా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం
- ఇచ్చే జీతం మూరెడు.. చెప్పే పనులు బారెడు
- పనిచేయని సెల్‌ఫోన్స్... ఆగని సర్వేలు, రిపోర్టులు
- పర్మినెంట్‌కు నోచని వైనం...పెరగని జీతం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, వర్కర్లకు కనీస వేతనాలు అందని ద్రాక్ష అయ్యాయి. చట్టపరమైన ఏలాంటి సదుపాయాలు, బెనిఫిట్స్ అందట్లేదు. పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని అంగన్వాడీలు పోరాడుతున్నారు. వీటిని పరిష్కరించకపోగా నాలుగు దశబ్దాలకు పైగా సెంటర్లను సమర్థవంతగా నడుపుతున్న అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం దొంగల్లా చిత్రీకరించే కుట్ర చేస్తుంది. సెంటర్లలో సీసీ కెమెరాలు పెట్టాలని, బయో మెట్రిక్ విధానం అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. రాష్ట్రం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలకు చెందిన అంగన్వాడీలు కలెక్టరేట్లను ముట్టడించి ఆందోళన చేశారు.

> అంగన్వాడీల శ్రమను అవమానపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణ యించడం దేనిని సూచిస్తుంది. 48 ఏళ్ల ఐసీడీఎస్ వ్యవ స్థలో అంగన్వాడీల పనితీరు వల్లనే రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించ గల్గుతున్నాం. ప్రాథమిక విద్యలో పిల్లల నమోదును పెంచుకుంటున్నాం. కానీ..! మూరెడు జీతమిచ్చి బారెడు పనిచే యిస్తున్న ప్రభుత్వాలు అంగన్వాడీలను దొంగల్లా చిత్రీకరించి సీసీ కెమెరాలు, బయో మెట్రిక్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని చూస్తున్నారు. ఏండ్ల తరబడిగా పనిచేస్తున్న ఆయాలు, టీచ ర్లను పర్మినెంట్ చేయకుండా కనీస వేతనం ఇవ్వకుండా అవమానిస్తూ ఆంక్షలు విధించడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

సీసీ కెమెరాలు పెట్టొద్దు



సీసీ కెమెరాలు, బయో మెట్రిక్ విధానం పెట్టొద్దు. దశాబ్దాలుగా నిజాయితీతో పనిచేసున్నం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. పేద ప్రజలకు సేవ చేస్తున్న అంగన్వాడీల పట్ల సానుకూలంగా ఆలోచించి సమస్యలు పరిష్కరించాలి. పర్మినెంట్ చేయడం, కనీస వేతనాలివ్వడం గురించి పట్టించుకోకుండా అదనపు ఆంక్షలు పెట్టడం విడ్డూరంగా ఉంది. సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ రద్దు చేయకపోతే తీవ్రంగా ఉద్యమిస్తాం.

- శశికళ, మంగమ్మ, అంగన్వాడీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు

సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఉపసంహరణకై ఉద్యమం

అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరలు పెట్టాలని, విధిగా బయోమెట్రిక్ పద్ధతిలో హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది, ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉన్న 8 వేల మంది అంగన్వాడీ వర్కర్లు సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట కలెక్టరేట్ల ఎదుట బైటాయించి ఆందోళన చేశారు. మార్చి 2న సీఎం రేవంత్‌రెడ్డి ఐసీడీఎస్‌పై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా జాగ్రతలు తీసుకోవాలని చెబుతునే ప్రతి సెంటర్‌లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశ పట్టాలని ఆదేశించారు. అంగన్వాడీలను దొంగలుగా ఆరోపించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వం సీసీ కెమెరాల్నిపెడితే ఉద్యమిస్తామని సీఐటీయూ హెచ్చరిస్తుంది.



జీతం మూరెడు...పని బారెడు

సెంటర్లను నడపడమే కాకుండా ప్రభుత్వ పరమైన అనేక పనులు చేయిస్తున్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల్ని ప్రజలకు చేరేలా చూడడం, ఓటర్ల నమోదు, పల్స్‌పోలియో, కరోనా, వివిద సర్వేలు చేయడం, సెల్ ఫోన్ యాప్స్‌లో రిపోర్టు పంపడం, రికార్డులు రాయడం వంటి అనేక పనుల్ని చేయిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 1500, సిద్దిపేటలో 1500, మెదక్‌లో 900 వరకు అంగన్వాడీ సెంటర్లున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 8 వేలకు పైగా అంగన్వాడీ వర్కర్లున్నారు. వీరంతా సెంటర్లు నడుపుతూ ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా మాతృమరణాల్ని తగ్గించడం, పిల్లల్లో పోషణ స్థాయిని పెంచడం, రక్తహీనతను నివారించడం కోసం కృషి చేస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడమే కాకుండా వైద్య పరమైన సేవలు చేస్తున్నారు. పౌష్టికాహార లోపం వల్ల రక్త హీనత సమస్యతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అంగన్వాడీ సెంటర్ల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. వాటి నిర్వహణ కోసం కష్టపడుతున్న అంగన్వాడీ టీచర్లు, వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు అందని ద్రాక్షలా మారింది.

న్యాయమైన డిమాండ్..

- అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరలు, బయోమెట్రిక్ పెట్టాలనే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి
- ఎండా కాలంలో ప్రభుత్వ స్కూల్స్‌తో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు కూడా ఒకపూట బడి పెట్టాలి
- మే నెలంతా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ఒకే సారి వేసవి సెలవులివ్వాలి
- గతంలో ఇచ్చిన సెల్‌పోన్స్ పనిచేయనందున 5జీ డేటా టెక్నాలజీతో కొత్త ట్యాబ్‌లివ్వాలి
- 24 రోజుల సమ్మెకాలం వేతనాలివ్వాలి. ప్రతి నెలా 1వ తేదీన్నే వేతాలివ్వాలి
- పాత పద్దతిలోనే ప్రమోషన్స్ ఇవ్వాలి. వయసును 50 ఏండ్లకు పెంచాలి
- ఆన్‌లైన్ సమస్య వల్ల జీతాలు ఆగిపోయిన వారికి వెంటనే చెల్లించాలి
- సెంటర్ అద్దెలు, గ్యాస్ బిల్లులు, ఆరోగ్య లక్ష్మి మెస్ ఛార్జీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- పీఆర్సీ ఏరియర్స్ 2021 జులై, అక్టోబర్, నవంబర్ మూడు నెలలవి వెంటనే చెల్లించాలి
- కనీస వేతనం రూ.26 వేలివ్వాలి. పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి.
- సుప్రీంకోర్ట్ తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ చెల్లించాలి. రెండో పీఆర్సీ ఫైనల్ చేసినప్పుడు అంగన్వాడీలకు కనీస వేతనం నిర్ణయించాలి. కారుణ్య నియామకాలు చేపట్టాలి
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు రూ.1లక్ష ఇవ్వాలి. ఐసీడీఎస్‌లో ఉన్న యాప్స్‌ను రద్దు చేసి ఒకేయాప్ ఉండేలా ఉత్తర్వులి వ్వాలి. జీవో 14,19,8లను వెంటనే సవరించాలి
- ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలను పిల్లలకు రూ.5లకు, గర్భిణీ, బాలింతలకు రూ.10లకు పెంచాలి.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని జూకల్, అనంతసాగర్, అంతర్ జగన్నాథ్‌పూర్ ఒక్కొక్క గ్రామంలో రూ.5లక్షలతో సీసీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్న దన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తామన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఎమ్మెల్యేలకు ప్రత్యేక నిధులు ఇవ్వలేదని.. కానీ సీఎం రేవంత్‌రెడ్డిని ఖేడ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని అడగ్గా.. వెంటనే మున్సి పాల్టీకి రూ.20 కోట్లు, నారాయణఖేడ్ నియోజకవర్గానికి రూ.10 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌సీఎస్ చైర్మెన్ అశోక్ రెడ్డి, ఎంపీపీ తనయుడు కర్ర రమేష్ చవాన్, పీఎస్‌సీఎస్ మాజీ చైర్మెన్ శంకర్ పటేల్, మాజీ సర్పంచ్ సంగన్న ముదిరాజ్, శంకర్, పండరిరెడ్డి, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

సామాజిక సేవలో 'పారగాన్' సేవలు అభినందనీయం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బండ్లగూడలో రూ.1.30కోట్లతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ భవనాల ప్రారంభం



నవతెలంగాణ-పటాన్‌చెరు

సామాజిక సేవలో పారగాన్ పరిశ్రమ సహకారం ప్రశంసనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ మార్క్స్ కాలనీలో గల పారగాన్ పరిశ్రమ ఆర్థిక సహకారంతో కోటి 30 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అత్యంత నిరుపేదలు నివసించే మార్క్స్ కాలనీలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఆధునిక సౌకర్యాలతో భవనాలు నిర్మించడం పట్ల పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేండ్లలో పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు వివిధ పరిశ్రమల సహకారంతో ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేశామన్నారు. పాఠశాలలో గ్రంథాలయం పుస్తకాల కోసం సొంత నిధులు అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బండ్లగూడ అధ్యక్షులు గోపాల్, పరిశ్రమ డైరెక్టర్ సిద్ధార్థ్, ప్రతినిధులు బిను, శ్రీజిత్, మల్లేష్ యాదవ్, చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని.. అందుకు కార్యకర్తలు శ్రమించి కష్టపడాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పోతుల బొగుడ గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నివాసంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యకర్తలు అధైర్య పడకుండా పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి అధిష్టానం సూచించిన అభ్యర్థి గెలుపునకు అందరూ కష్టపడాలన్నారు. కాగా ఇదిలా ఉంటే బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇదే మండలనికి చెందిన వ్యక్తి ఏక ఛత్రాధిపత్యం వహించి.. ఒంటెద్దు పోకడలతో కార్యకర్తలను విస్మరించాడని.. ఆ వ్యక్తే ఎమ్మెల్యే ఓటమికి కారణమంటూ సమావేశంలో కార్యకర్తలు చర్చించుకున్నట్టు సమాచారం. ఆ వ్యక్తిని పార్టీకి దూరం పెడితే తిరిగి పుంజుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ వినోద్ గౌడ్ చంద్రశేఖర్, శివాజీరావు, శ్రీహరి, ఘని, బసవరాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గుంతపల్లి యూపీఎస్ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులైతోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా చార్లెస్ జాన్, ఎంఈఓగా వరప్రసాద్, హెచ్ఎంగా శుషాంత్, ఉపాధ్యాయులుగా హర్షిక, మనీషా, వైష్ణవి, శారోన్, పల్లవి, మారుతి, శివకుమార్, హరిప్రసాద్ వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు విశ్వేశ్వర, జమునారాని, శకుంతల, సురేష్, గాయత్రి పర్యవేక్షించారు.



పారిశుధ్య కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలి

- జాతీయ సఫయి ఖర్మచారి కమిషన్ చైర్మెన్ డాక్టర్.పీపీ వావాజీ



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని పారిశుధ్య కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కోసం వెంటనే దరఖాస్తు చేయించాలని జాతీయ సఫాయి ఖర్మచారి కమిషన్ డా.పి పి వావాజీ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్మికుల సమస్యల తెలుసుకోవడం కోసం జిల్లా స్థాయి అధికారులు, పారిశుధ్య కార్మికులతో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలోని అర్హులైన కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ అప్డేట్ చేయాలన్నారు. కోవిడ్ సమయంలో సేవలు అందించిన సఫయి ఖర్మ చారులను అభినందించారు. అవుట్ సోర్సింగ్ ద్వారా సకాలంలో జీతాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సఫయి కర్మాచారులకి వెంటనే ఐడెంటిటీ కార్డులను అందజేయాలన్నారు. మూడు నెలలుకు ఒకసారి ఖరమ్చారులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. రిటైర్మెంట్ అయిన సఫాయి ఖర్మచారులకు ఉద్యోగుల బెనిఫెట్స్ పూర్తిగా చెల్లించాలని అధికా రులను ఆదేశించారు. సఫాయి ఖర్మాచారుల కారుణ్య నియా మకాలను పెండింగ్‌లో ఉంచొద్దని అధికారులకు సూచించారు. పారిశుధ్య సివరేజ్ పనులు చేస్తూ ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం అందించాలన్నారు. అట్రాసిటీ కేసుల వివరాలు కమిషన్‌కు వెంటనే అందించాలని ఆదేశించారు. అట్రాసిటీ కేసులలో త్వరగా న్యాయం జరిగే జిల్లా చూడాలని ఆదేశించారు. సపోర్టింగ్ స్కీమ్‌ల ద్వారా సఫయి ఖర్మచారులకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలన్నారు. టాయిలెట్ కాంట్రాక్టు లలో సఫయి ఖర్మచారుల కుటుంబాలకు ప్రాధ్యన్యత ఇవ్వాలి అని, పీఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, గృహలక్ష్మి పథకలలో సఫాయి కర్మచారుల కుటుంబాలకు లబ్ది చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారుడు గిరేందర్నాథ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సాంఘిక సంక్షేమాధికారి రామాచారి, సంబంధిత జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లుపోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి నుంచి ప్రేరణ పొందండి

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో విశిష్ట భౌతికశాస్త్ర ఆచార్యుడు ప్రొఫెసర్ బీవీఆర్ టాటా



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఏ పరిశోధనకైనా ప్రకృతే మూలమని, దాని నుంచి ప్రేరణ పొంది, వాటికి ప్రయోగశాలలో ఆచరణాత్మకంగా రుజువు చేయాలని భౌతికశాస్త్ర విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బీవీఆర్ టాటా సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఫొటోనిక్ స్ఫటికాల నవ యానాల ఘర్షణ: భౌతికశాస్త్రం, సెన్సింగ్ అప్లికేషన్స్' అనే అంశంపై మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన అతిథ్య ఉపన్యాసం చేశారు. కొల్లాయిడల్ క్రిస్టల్ టెంప్లేట్లు మూడు కోణాల్లో నానోమీటర్ నుంచి సబ్ మైక్రో మీటర్ లక్షణాలతో ఆవర్తనాలను నిర్మించడానికి బహుముఖ సింథటిక్ సాంకేతికగా మారుతుందన్నారు. ఈ సాంకేతికత విభిన్న పరిమాణాలు, స్వరూపాలు, కూర్పులతో పోరస్ పదార్థాల సంశ్లేషణను అనుమతించడమే గాక, వివిధ సెన్సింగ్ అప్లికేషన్లకు దారితీస్తుందన్నారు.ఎలక్ట్రాన్‌ల కంటే ప్రోటాన్‌లను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, ప్రోటాన్‌లు పరమాణువులతో ఢీకొనే అవకాశం ఉందని, తత్ఫలితంగా ఎక్స్- కిరణాలు విడుదలవుతాయన్నారు. ఇది భవిష్యత్తులో మరింత ప్రత్యేకమైన పదార్థాలు, అప్లికేషన్ల అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు.భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం అతిథికి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ ఉపన్యాసం భౌతికశాస్త్రంలో అత్యాధునిక పరిజ్ఞానం,దానిఅనువర్తనాలపై లోతైనఅవగాహనను ఏర్పరచింది.

రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు పర్చాలి

- నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, అనగంటి వెంకటేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని.. అలాగే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, అనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ అధ్యక్షతన వహించగా.. ముఖ్య వక్తలుగా నాగరాజు, వెంకటేష్ హాజరై మాట్లాడారు. దేశంలో అధికారంలోకి రాకముందు బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరు ద్యోగులకు హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నిలబెట్టుకోకుండా మోసం చేసిందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అంటే ఇప్పటివరకు 20 కోట్ల ఉద్యోగాలు బాకీ పడిందన్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్నికలు రావడం వల్ల మళ్ళీ మతాల పేరుతో రాజకీయాలు చేస్తుంది తప్పా.. ప్రజలకు ఒరిగ పెట్టింది ఏం లేదన్నారు. విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి.. కార్పొరేట్లకు అప్పచెప్పే విధంగా జాతీయ విద్యా విధానాన్ని 2020ని తీసుకురా వడం జరిగిందన్నారు. ఈ విద్యా విధానంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఓసి లో పేద పిల్లలకు ఒరిగేదేమీ లేదని.. దాంతో విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని రద్దుచేసి ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగ హామీని నిలబెట్టుకోవాలన్నారు. లేని యెడల విద్యార్థులు, నిరుద్యోగులు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ అధ్యక్షులు అలిమెల మాణిక్యం, డివైఎఫ్ఐ జిల్లా కార్య దర్శి అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, రమేష్ ఉపాధ్యక్షులు సతీష్, గర్ల్స్ కన్వీనర్ వాణి, కోకన్వీనర్ సాక్షి, నాయకులు రవికిరణ్‌గౌడ్, పవన్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పోచారం రేణుక ఎల్లమ్మ తల్లి జాతర

నవతెలంగాణ-పటాన్‌చెరు



గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని పోచారంలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు కోడూరి బిక్షపతి, తలారి బిక్షపతి, శ్రీశైలం గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
బుధవారం | 13 మార్చి 2024 | www.navatelangana.com

విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్



పట్టణంలోని కైలాస గిరి శివాలయం ఆవరణలో స్థాపించబడిన శ్రీ అష్టోత్తర సహస్ర నాగదేవత మందిరంలో 1008 నాగదేవత విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్ ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పార్టీ ఝురాసంఘం మండలా ధ్యక్షులు మచనూర్ వెంకటేశం, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఝురాసంఘం ఆలయ మాజీ చైర్మెన్ నర్సింహ గౌడ్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడికి వినతిపత్రం

నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ సఫాయి కర్మాచారి కమిషన్ సభ్యులు పీపీ వావా సంగారెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఐఐటి హైదరాబాద్‌లో జిల్లా దళిత సంఘాల ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. శాలువా, మెమెంటోతో సత్కరించి క్యాలెండర్ అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ మాట్లాడుతూ.. సఫాయి కర్మచార్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పంబాల దుర్గాప్రసాద్, దళిత సంఘాల నాయకులు, విద్యాసాగర్, జల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు అందజేత

నవతెలంగాణ-సంగారెడ్డి

స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 'వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ' ఆధ్వర్యంలో కీర్తిశేషులు మాశెట్టి వెంకటేశం గుప్తా జ్ఞాపకార్థం వేయి మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను శ్రీశ్రీశ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి చేతుల మీదగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి మా ఇల్లు వ్యవస్థాపక అధ్యక్షులు తూపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. సమాజానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూన సంతోష్, పుల్లూరి ప్రకాష్, సుధాకర్, కసిని రాజు, తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ఉద్యోగుల విహారయాత్ర

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సంగారెడ్డి జిల్లా పరిధిలోని రామచంద్రాపురం మండల శాఖ అసోసియేట్ అధ్యక్షులు తడుక నాగభూషణం ఆధ్వర్యంలో మంగళవారం 40 మంది విశ్రాంత ఉద్యోగులు ఒక రోజు విహార యాత్రకు వెళ్లారు. యాదాద్రి లక్ష్మి నర్సిహ్మస్వామి దర్శనం చేసుకుని మధ్యలో మానెపల్లీ హిల్స్‌లోని స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులకు ఒత్తిడి తగ్గించుకునేందుకు ఉల్లా సంగా, సంతోషంగా జీవించేందుకు ఇలాంటి విహారయాత్రలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వయస్సు పెరుగుతున్న వారికి స్నేహితులతో తన ఆప్యా యులతో కలిసి ప్రయాణాలు, ఒకరి కొకరి ఆలోచనలు పంచుకున్నట్లయితే ఉల్లాసంగా ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమ ంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి రాములు, ఉపాధ్యక్షుడు విశ్వనాథ రావు, ఆర్థిక కార్యదర్శి బస్వరాజ్, ప్రచార కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, మధుసూదన్ శర్మ, చక్రపాణి, ప్రకాష్, వెంకటేశ్వర్లు, సుభాన్‌రెడ్డి, సి.నాగేశ్వర్ రావు, జాగ్గా రెడ్డి, మనోహర్, యాదయ్య పోచయ్య, కిషన్, విఠల చార్య, డి.అశోక్, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులకు శిక్షణ

నవతెలంగాణ-మునిపల్లి

అధిక సాంద్రత పత్తి పంటలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై మండలం కేంద్రంలోని మునిపల్లి రైతు వేదికలో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పత్తి పంటలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు విజయ లక్ష్మి, స్నేహలతలు అవగాహన కల్పించారు. నేషనల్ కాటన్ ప్రాజెక్ట్ సమన్వయకర్తలు రాహుల్ విశ్వకర్మ , సరిత ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తారణాధికారులు రహమాన్, సంగీత,స్నేహ ఇతర వ్యవసాయ శిక్షణ అధికారులు రాజశేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మున్సిపల్ చైర్మెన్ వివాహ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి వివాహ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, వివిధ పార్టీల నేతలు, అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి.. పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొలను రోజాబాల్ రెడ్డి మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపాల్టీ అభివృద్ధిపథలో నడిపిస్తామని, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- ఎన్నికల నిర్వహణ, సన్నద్ధతపై కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి



భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. హౌస్ ఆఫ్ పార్లమెంట్‌కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు జిల్లా ఎన్నికల అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్‌ఓ పద్మజారాణి, ఆర్‌డీఓలు పాండు, రాజు, వసంత కుమారి, ఎన్నికల సంబంధిత అధికారులు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాలొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని, ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి చెకింగ్ నివేదికల సమర్పించాలన్నారు. 85 ఏండ్ల పై వయస్సు గల ఓటర్ల పోలింగ్ పాల్గొనే ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసే పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాల కల్పించాలన్నారు. నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలన్నారు. జిల్లాలలో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ ల పై పూర్తిస్థాయి కంట్రోల్ ఉండాలని, ఎన్నికల ప్రచారాన్ని వ్యక్తం ప్రచురించే ప్రతి ఫ్లెక్సీ కరపత్రాలు ముందస్తుగా మన అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ పై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలను నిరంతరం పరిశీలించాలన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పుల పై ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ధరణి స్పెషల్ డ్రైవ్‌కి సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఆర్‌డీఓలను తహసీల్దార్లను ఆదేశించారు. ఆర్‌డీఓ, తహసీల్దార్‌లతో మంగళవారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ధరణి పెండింగ్ ఫైల్స్ ప్రక్రియపై సమీక్షించి తహసీలదార్‌లకు పలు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌లతో మాట్లాడుతూ.. ఇప్పటివరకు 61 శాతం మాత్రమే పూర్తైనాయని, అన్ని ధరణి పెండింగ్ దరఖాస్తులు ఈ వారంలో 100 శాతం పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్లు పరిశీలించిన దరఖాస్తులను ఆర్‌డిఓ కార్యాలయానికి, కలెక్టరు కార్యాలయానికి త్వరితగతిన పంపాలన్నారు. సంగారెడ్డి, అందోల్ డివిజన్‌లలో పెండింగ్ దరఖాస్తులు ఎక్కువ ఉన్నాయని వాటిని త్వరగా పూర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ ల్యాండ్ క్షేత్ర స్థాయిలో సిబ్బంది పరిశీలించి రికార్డులు సమర్పించాల న్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఓలు సంబంధిత అధికారులు సంబంధిత తహసీల్దార్లు పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్‌లు వొద్దు

- సమ్మె కాలం వేతనాలివ్వాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం
- అంగన్వాడీ ఉద్యోగులతో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-సంగారెడ్డి



అంగన్వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ.. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలనే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ పీడీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్‌ను దొంగలుగా ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి ఎలా బలోపేతం చేయాలనే అంశాలు సమావేశంలో చర్చించకుండా.. అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం తీసుకునే చర్యలు సమావేశంలో చర్చించకుండా, పేద ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్‌ను అవినీతిపరులని ఆరోపించడం అన్యాయమన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత 24 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు ఒంటి పూట బడితోపాటు మే నెల అంతా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇద్దరికీ ఒకేసారి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చామన్నారు. సమ్మె అనంతరం ఈ సమస్యను పరిష్కారం చేస్తావని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ అంశాలను కొత్త ప్రభుత్వానికి, సంబంధిత మంత్రికి, అధికారులకు అనేక సార్లు విన్నవించామన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించలేదన్నారు. 24 గంటలు ఆన్‌లైన్ పనిని చిన్న ఫోన్‌లో చేయడం వల్ల కంటి సమస్యలు పెరిగి.. కండ్లు కనబడకుండా పోతున్నాయన్నారు. పనిచేయని సెల్‌ఫోన్లను తీసుకొని.. ఆన్లైన్ పని కోసం ఫైవ్ జి డేటా టెక్నాలజీతో కొత్త ట్యాబ్‌ను ఇవ్వాలన్నారు. ఆన్లైన్ పనికి వేతనాలకు పెట్టే షరతులు రద్దు చేయాలని కోరారు. 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారము చేయకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి మంగ, జిల్లా అధ్యక్షులు శశికళ, సీఐటీయూ జిల్లా కోశాధికారి కే రాజయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్, విద్యాసాగర్, ఏసు మని, నాయకులు బాబు రావు, సతీష్, అంగన్వాడి టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

మెరుగైన రవాణ కోసం బ్రిడ్జీల నిర్మాణం



నవతెలంగాణ-జిన్నారం

గ్రామీణ ప్రాంతాల మధ్య అంతర్గత రవాణా సౌకర్యాల పరికల్పన లో భాగంగా గ్రామాల మధ్య అంతర్గత బ్రిడ్జిలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జంగంపేట వావిలాల, అండూర్ గ్రామాల్లో 76 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించతలపెట్టిన బ్రిడ్జ్, కల్వర్టు నిర్మాణాలకు సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్, జి వెంకటేశం గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం ద్వారా రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల జాతర కొనసాగిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పూర్తి పారదర్శకంగా నిధులు కేటాయించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగానే స్థానికులు ఎమ్మెల్యే జీఎంఆర్ జడ్పీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్‌గౌడ్ బృందాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం లక్ష్మీపతి గూడెంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయాన్ని ఎమ్మెల్యేబృందం దర్శించుకున్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్‌రెడ్డి, కోరబోయిన నరేష్, యనగండ్ల నరేందర్ గౌడ్, జగంపేట శంకరప్ప, పలువురు మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచ్లు వెంకటయ్య, ఖదీర్, చిట్ల సత్యనారాయణ, శెట్టి శివరాజ్, ఆంజనే యులు, నవనీత రెడ్డి గోవర్ధన్ రెడ్డి, హరి శంకర్ గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి, బ్రహ్మేంద్ర గౌడ్, పల్పాటి భాస్కర్, మహేష్, భీమావు, రాజశేష్, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

షహబాజ్ మృతి తీరని లోటు..

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ కోహీర్ పట్టణ అధ్యక్షులు షహబాజ్ మృతి పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. షహబాజ్ మృతివార్త తెలుసుకుని ఆయన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న వయసులో షహబాజ్ మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఉమర్ అహ్మద్ మాజీ సర్పంచ్ మహమ్మద్ ఖలీమ్, ఎంపీటీసీ



హనుమాన్ జావేద్, మహబూబ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాలతోనే నాయకుడికి గుర్తింపు

నవతెలంగాణ-జహీరాబాద్



సామాజిక సేవ కార్యక్రమాలతోనే నాయకులకు గుర్తింపు లభిస్తుందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బోల్గార్ సంగప్ప ముదిరాజ్ అన్నారు. సంఘం సమావేశ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న బరువు దత్తాత్రిని మంగళవారం ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. తమ వృత్తి ధర్మాలను చేసుకుంటూనే.. సామాజిక, కుల, అత్యాత్మిక, యోగా, రాజకీయం, మానవత్వం వంటి రకరకాల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న వారిని సన్మానించడం వల్ల వారికి మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్, బరూర్ దత్తాత్రి ముదిరాజ్, రవి కుమార్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, మచ్చేందర్ ముదిరాజ్,బెతలుడు ముదిరాజ్, మల్లికార్జున్ ముదిరాజ్,రఘు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ధరణిలో భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ధరణిలో భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నారాయణఖేడ్ తహసీల్దార్ భాస్కర్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టిందని.. అందులో రెవెన్యూ అధికారులు గ్రామాలు, బస్తీలు తిరిగి రైతుల నుం చి దరఖాస్తులు తీసుకున్నా రన్నారు. కానీ ఎక్కడ కూడా ఆ సమస్యలకు పరిష్కారం లభించలేదన్నారు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్, సీసీఎల్ఏ పరిధిలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వం ఆదేశించింద న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తు న ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) నారాయణఖేడ్ ఏరియా కమిటీ సభ్యు లు అరుణ్, మోషప్ప, నాయకులు సతీష్, రాములు, హరిపా ల్, దళిత సంఘాలనాయకులు సాయిలు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు పెండింగ్ వేతనాలివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎన్‌హెచ్‌ఎం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి.. అనంతరం డీఎంఅండ్‌హెచ్‌ఓ గాయత్రి దేవికికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్‌హెచ్‌ఎం పరిధిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ఏఎన్‌ఎం సెకండ్ ఏఎన్‌ఎంలకు గత 3 నెలల నుండి వేతనాలు రాక ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నెలనెలా వేతనాలు రాకపోవడంతో రూమ్ రెంట్లు, స్కూల్ ఫీజులు కట్టలేక, ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎన్‌ఎం, స్టాఫ్ నర్స్, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు టీడీఏసీఎస్, బ్లడ్ బ్యాంకు అండ్ అన్ని ఆరోగ్య విభాగాల్లో పనిచేస్తున్న ఎన్హెచ్ వాళ్లకు ఇప్పటివరకు వేతనాలు రాకపోవడం చాలా దారు ణమన్నారు. పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలన్నారు. అన్ని ఆరోగ్య విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యో గులను క్రమబద్ధీకరించాలని కోరారు. 5శాతం పర్సెంటేజీని అమలు చేయాలన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమ స్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ యూనియన్ సంగారెడ్డి బ్రాంచ్ అధ్యక్షులు, రాజు, కార్యదర్శి, వినోద్ కోశాధికారిగా, ఇమ్రాన్ నాయకులు, రాజేష్ , రాము, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో న్యాల్కల్ తహసీల్దార్ మృతి

నవతెలంగాణ-న్యాల్‌కల్




గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న న్యాల్‌కల్ తహసీల్దార్ భాను కిరణ్ మంగళవారం ఉదయం మృతి చెందారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలానికి చెందిన ఆయన అనారోగ్యంతో బాధపడుతూ.. హైదరాబాదులోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం మరణించారు. తహసీల్దార్ మృతి పట్ల మండల రెవెన్యూ అధికారులు, నాయబ్ తహసీల్దార్ రాజిరెడ్డి, సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు భానుకిరణ్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపాల్టీ అభివృద్ధి పనుల కోసం రూ. 20 కోట్లు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి చిత్రపటాలకు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు వివేకానంద్, నర్సింలు, మజీద్, నాయకులు సద్దాం, రామ కృష్ణ, హనుమాన్లు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నిధుల మంజూరి పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు.



ఎల్బీ స్టేడియానికి తరలిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-జిన్నారం

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ పార్టీ అధ్యక్షుడు అమిత్ షా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బూత్ అధ్యక్షుల సమావేశానికి మండలం నుంచి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్ర మం లో బీజేపీ నేతలు ప్రతాప్‌రెడ్డి, నర్సింగ్‌రావు, రాజిరెడ్డి, జగన్‌రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మెదక్
బుధవారం | 13 మార్చి 2024 | www.navatelangana.com

అభివృద్ధిలో దూసుకెళ్తున్న కాంగ్రెస్



నవతెలంగాణ- కౌడిపల్లి

అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే గ్రామాలలో అభివృద్ధిలో ప్రభుత్వం దూసుకెళ్తున్నదాని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రఘు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామంలో హనుమాన్ టెంపుల్ నుంచి బాన్సువాడ లక్ష్మారెడ్డి ఇంటి వరకు సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే 6 గ్యారంటీ పథకాలు ఎన్నికల్లో మేనిఫెస్టోగా పెట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు హామీలను ప్రజలకు అందిస్తుందని ఆయన గుర్తు చేశారు. గ్రామాలలో విద్యుత్ వినియోదారులు ఇంటింటికి 200 యూనిట్లు ఉచితంగా ఇవ్వడంతో ఇంటి వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు గ్యాస్ సిలిండర్ సబ్సిడీని బ్యాంకు ఖాతాలలో జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఫారుక్ అలి, బాలా గౌడ్, కుద్బుద్దిన్, కృష్ణ, గాండ్ల నర్సింలు, బురుగారి కృష్ణ, విట్టల్, జాంగిర్, బేస్త కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని నర్సింగ్ హోమ్ సీజ్

డిప్యూటీ డీఎంహెచ్వో విజయలక్ష్మి
నవతెలంగాణ- కౌడిపల్లి



అనుమతి లేకుండా నర్సింగ్ హోమ్ నడిపిస్తే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని 765 డి రహదారి పక్కన పేరులేని నర్సింగ్ హోమ్ నిర్వహణ చేస్తున్నారని కొంతమంది జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు రావడంతో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ రంజిత్‌రెడ్డితో కలిసి నర్సింగ్ హోమ్‌ను సీజ్ చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఆఫీసర్ విజయేందర్, సిబ్బంది కృష్ణవేణి, శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను దొంగలుగా చిత్రీకరించడం హేయమైన చర్య

- ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- ఒక్క పూట బడితో పాటు సెలవులివ్వాలి
- 24 రోజుల సమ్మె హామీలను అమలుచేయాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం





నవతెలంగాణ-మెదక్

అంగన్వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హేయమైన చర్య అని, వెంటనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం పేర్కొన్నారు. మంగళవారం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి ప్రధాన ద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. సుమారు 30 నిమిషాల పాటు నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పట్టణ సీఐ దిలీప్ కుమార్ అక్కడికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇదే క్రమంలో సీఐకి అంగన్వాడీ ఉద్యోగులకు మధ్య స్వల్ప వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం అదనపు కలెక్టర్ రమేష్, ఐసీడీఎస్ జిల్లా సూపరింటెంట్ పద్మజకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి రెండవ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికహారం దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దీని కోసం అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారన్నారు. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్‌లను దొంగలుగా ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి ఎలా బలోపేతం చేయాలని అంశాలు సమావేశంలో చర్చించకుండా, 48 ఏళ్లగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమావేశంలో చర్చించకుండా, వీటన్నిటిని పక్కనపెట్టి పేద ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్‌ను అవినీతిపరులుగా ఆరోపించడం అన్యాయమన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలనే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. గత 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు మిగిలిన సమస్యలతో పాటు వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడితో పాటు మే నెల అంతా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్‌కు ఇద్దరికీ ఒకేసారి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. సమ్మె అనంతరం ఈ సమస్యపైన పరిశీలించి పరిష్కారం చేస్తామని గత ప్రభుత్వం మంత్రులు హామీ ఇచ్చారని, ఆ అంశాలను కొత్త ప్రభుత్వానికి సంబంధిత మంత్రి అధికారులకు అనేకసార్లు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కారం చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ కుటుంబ సర్వే చేయాలని అధికారులు చెబుతున్నారని, ఆ పనికి ఆటంకంగా ఉన్న అంశాలు పరిశీలించాలని కోరుతున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు ఇచ్చి చాలా సంవత్సరాలు అవుతుందని, అవి స్టోరేజ్ ఫుల్ అయి పని చేయడం లేదన్నారు. 24 గంటలు ఆన్లైన్ పని చిన్న ఫోన్‌లో చేయడం వల్ల కంటి సమస్యలు పెరిగి కండ్లు కనపడకుండా అవుతున్నాయన్నారు. ఆన్లైన్ పని కోసం ఫైవ్ జి డాటా టెక్నాలజీతో కొత్త ట్యాబ్ ఇవ్వాలని, ఆన్లైన్ పనికి వేతనం పెట్టే షరతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, రెండో పిఆర్సిలో ఐదు శాతం ఐఆర్, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్‌లుగా అప్డేట్ చేస్తామని జీవో ఇస్తామని, సమ్మె కాలపు వేతనాలు, ప్రమాద బీమా, మే నెల సెలవులు, ఆన్లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చూస్తామని మిగిలిన సమస్యలు పరిష్కారం చేస్తామనే హామీలు ఇవ్వడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం ఆ హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ, కార్యదర్శి నర్సమ్మ నాయకులు లలిత, మంజుల, సంతోష, సావిత్రి, ఇందిర, మంగ, మమత, భారతి, జబీన, శారద, శ్రీలత, శివలక్ష్మి, నాగమణి, శ్యామల, సంగీత, సునీత, వనజ, శిరీష, శోభ, శ్రీదేవి, కవిత, వాణి, రమాదేవి, స్రవంతి, రజిత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

అక్రమ నిర్మాణాలను చేపట్టిన 14 మందికి నోటీసులు
ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి
నవ తెలంగాణ-నర్సాపూర్



ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సాపూర్ పట్టణంలోని మెదక్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన 731 సర్వే నంబర్ అసైన్డ్ భూముల్లో కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. అందులో వాణిజ్యపరమైన వ్యాపారాలు చేస్తున్నారని ఈ విషయమై తమ దృష్టికి రాగా 14 మందికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. నోటీసులు అందుకున్న వారు 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని లేకుంటే భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకుంటుందన్నారు. ఎవరైనా అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీవో హెచ్చరించారు.

నాణ్యమైన నూనెతో రుచికరమైన భోజనం

నవతెలంగాణ-టేక్మాల్



నాణ్యమైన నూనెతో వంటలు రుచికరంగా ఉంటాయని మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధనురా ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అనంతరము ఆయన మధ్యాహ్న భోజన సమయంలో వంటలను పరిశీలించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులు, వంటవారితో మాట్లాడారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం వండి పెట్టాలని చెప్పారు. సకాలంలో మధ్యాహ్న భోజన బిల్లులు వచ్చేలా చూస్తామన్నారు. మూత్రశాలలో తాగునీరు సక్రమంగా ఉందా అని పాఠశాల ప్రధానోపాధ్యాయులును అడిగి తెలుసుకున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే సంజీవరెడ్డి
నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చీల పల్లి ఉత్తులూరు శివాయపల్లి దానం పల్లి బూరుగుపల్లి గ్రామాలలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బూరుగుపల్లి కోటమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. రైతులకు మేలు చేసేందుకు ధరణి ప్రక్షాళనకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. పెద్ద శంకరంపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు, పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ మూసాపేట ఎంపీటీసీ రాజు నాయక్ నాయకులు రాజేందర్ గౌడ్ దాచ సంగమేశ్వర్ దానం పల్లి నారా గౌడ్ జనార్ధన్ పెరుమాండ్లు గౌడ్ దేవేందర్ సాయి రెడ్డి సత్యనారాయణ గోవింద్ రావు, కాశిరాం ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రిని అవమానించడం సరైంది కాదు

నవతెలంగాణ-చేగుంట



యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో దళిత ఉప ముఖ్యమంత్రి భట్టి మల్లు విక్రమార్కను అవమానపరచడం సరైనది కాదని టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి మాదిగ తీవ్రంగా ఖండించారు. చేగుంట పట్టణ కేంద్రం మక్క రాజుపేట రోడ్ ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ దళిత సంఘాల నాయకులతో కలిసి నిరసనలు వ్యక్తం చేశారు. టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి మాట్లాడుతూ యాదగిరిగుట్ట ఆలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి మల్లు విక్రమార్కను అవమానించడం, ఒక దళితుడనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ముఖ్యమంత్రి తర్వాత హోదా కలిగి యున్న డిప్యూటీ సీఎం స్థాయిని కించపరిచే విధంగా క్యాబినెట్ మంత్రుల కన్నా తక్కువ స్థాయిలో కూర్చోబెట్టడం ఎంతవరకు సమంజసమని ఎమ్మార్పీఎస్ దళిత ప్రజా సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడ్డి కృష్ణ, రాష్ట్ర నాయకులు బాలసాయి హరిప్రసాద్, ఏకలవ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నీల రాములు, మాసాయి పేట మండల అధ్యక్షులు చేపూరి సాయిబాబు, చీమల బిక్షపతి, మండల నాయకులు,నీల రాములు,బండి రాములు, బండి ఎల్లం, నర్సింలు,తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మూల మంత్ర విగ్రహ హెూమం

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్



మూల మంత్ర విగ్రహ హెూమాన్ని అంగరంగ వైభవంగా విశేష జనవాహిని మధ్య హెూమ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని కూచన్ పల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయంలో శివ పంచాయతన నూతన విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవంలో భాగంగా మహా మంత్ర విగ్రహ హెూమాన్ని నిర్వహించారు. ఈ నెల 11న ప్రారంభమైన ఈ మహెూత్సవాల్లో విగ్రహ దాతలు హెూమ కార్యక్రమంలో పాల్గొన్నారు. శివ పంచాయతన విగ్రహాలను కాశి విశ్వేశ్వరుని సన్నిధానం నుంచి తీసుకువచ్చిన బృందం సభ్యులు హెూమ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు శాస్త్రుల వేణు శర్మ, ఆలయ అర్చకులు కరణం మధుసూదన్, గ్రామ పెద్దలు చీనూరి నారాయణరెడ్డి, కొంపల్లి సుభాష్ రెడ్డి, కరణం రామకృష్ణ, గడ్డమీద సుధాకర్ గౌడ్, ఈర్ల లక్ష్మీనారాయణ, ఈర్ల రమేష్, మాజీ సర్పంచ్ దేవా గౌడ్, నామ అశోక్ ,వాడి బిక్షపతి, చీనూరి రామిరెడ్డి, ఆకుల యాదగిరి, బట్టు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన కలెక్టర్ రాహుల్

నవతెలంగాణ-మెదక్



జాతీయ స్థాయి సైక్లింగ్‌కు ఎంపికైన క్రీడాకారులను కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అభినందించారు. ఈ నెల 9, 10 తేదీల్లో రామాయంపేట్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో జిల్లాలోని ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ నుంచి ఆరుగురు క్రీడాకారులు బంగారు, వెండి, రజత పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం హర్షనీయమన్నారు. జాతీయ స్థాయిలో రాణించి జిల్లా పేరును భారతదేశ పటంలో ముందు వరుసలో ఉంచాలని శిక్షకుడు యాదగిరికి సూచించారు. ఇదే నెల 20 నుండి 25 వరకు హర్యానాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో ఈ క్రీడాకారులు పాల్గొనబోతున్నట్లు వివరించారు. అండర్ 16 మాస్టార్ట్ విభాగంలో దిలీప్ బంగారు పతకం కైవసం చేసుకోగా, అనుజ్ఞ వెండి పతకాన్ని సాధించడం జరిగింది. అలాగే అండర్ 14 మాస్టార్ట్ విభాగంలో ప్రణయ్ బంగారు పతకం, అనిల్ తేజ్ వెండి పతకాన్ని సాధించడం జరిగింది. అండర్ 14 ఇండివిజువల్ టైం ట్రయల్ విభాగంలో సిద్ధార్థ వెండి పతకం, హరీష్ రజత పతకం సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి నాగరాజు, సిబ్బంది రాజు, క్రీడాకారులు ఉన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా
సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం
నవతెలంగాణ - మెదక్





జిల్లాలో నెలకొన్న పోడు, ఈనాం భూముల సమస్యలను పరిష్కరించి రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దేవయ్య, కే.మల్లేశం పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రతి సోమవారం ప్రజావాణిలో 75 శాతం దరఖాస్తులు వస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు. పోడు భూమి హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ రెవెన్యూ భూములలో సుమారు 5000 మంది కాస్తులో ఉన్నారన్నారు. భూదాన వక్ఫ్‌బోర్డు భూములలో 1500 మంది కాస్తులో ఉన్నారన్నారు. రైతులకు గత ప్రభుత్వం భూ ప్రక్షాళన పేరుతో పట్టా పాస్ బుక్కులు ఇవ్వకుండా ఆపిందని, రైతులు పలుమార్లు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని ప్రభుత్వానికి, పాలకులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాగా గత పాలకులు పట్టా పాస్ బుక్కులు ఇప్పిస్తామని కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ రెవెన్యూ, భూదాన, వక్ఫ్‌బోర్డు భూములలో కాస్తులో ఉన్న రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని, భూమాత ధరణిలో పెండింగ్ భూసమస్యలు గ్రామాల్లో గ్రామ సభల ద్వారా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రతి గ్రామంలో ఇనాం భూముల సమస్య ప్రధానంగా ఉందన్నారు. కావున ఈనాం భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా కమిటీ సభ్యులు ఐలయ్య, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లచ్చగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, స్వామి, మల్లేశం, నాయకులు ఇస్తార్, నాగమణి, సుజాత, ఎల్లమ్మ, బైరమ్మ, అశోక్, వెంకట్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా పార్వతీ పరమేశ్వర కల్యాణ మహెూత్సవం

వైభవంగా బండ్ల ఊరేగింపు
గురుపాదగుట్ట శివాలయంలో ప్రత్యేక పూజలు
నవతెలంగాణ-పెద్దశంకరంపేట



పెద్దశంకరంపేట పట్టణం శివారులో కట్టమైసమ్మ గురుపాదు శివాలయం ఆవరణలో వేదబ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో. మరోవైపు మంగళవాయిద్యాల చప్పుళ్లతో పార్వతీ, పరమేశ్వర కల్యాణం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహెూత్సవం ఆలయకమిటీ బాధ్యులు కన్నుల పండువగా నిర్వహించారు. పలువురు గ్రామ పెద్దలు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కల్యాణోత్సవ మండపాన్ని రకరకాల పూలతో, అరటి దంగా అలంకరించారు. పార్వతీ పరమేశ్వరుడి ఉత్సవ విగ్రహాలకు వేద బ్రాహ్మణలచే కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం అలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అయా గృహాల నుంచి భక్తులు తరళివచ్చి స్వామివారికి నైవేద్యాలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ శివపార్వతుల కల్యాణోత్సవానికి ఆయా కాలనీల నుంచి భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వైభవంగా బండ్ల ఊరేగింపు గురుపాదగుట్ట శివాలయం జాతర ఉత్సవాల్లో భాగంగా ఎడ్లబండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. శివాలయం చుట్టూ ఐదు ప్రదక్షిణల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఎడ్ల బండ్లకు వివిధ రకాల చీరలతో, రంగు రంగుల కాగితాలతో దేవతామూర్తులు క్యాలెండర్లను ఎడ్లబండ్లపై అతికించి అందంగా అలంకరించారు. ఉదయం వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పేట ప్రజలు శివాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, మంచినీటి వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్. ఆలయ ధర్మకర్త బల్రాం సంగమేశ్వర్, ఆలయ కమిటీ అధ్యక్షులు, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, ఎంపీటీసీ వీణా సుభాష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు..

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

నూతన ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ రాజ్
నవతెలంగాణ-మెదక్



భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై హైదరాబాద్ నుంచి ముఖ్య ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని సన్నద్ధం చేసుకోవాలన్నారు. ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో మెదక్, నర్సాపూర్ ఆర్డీఓలు రమాదేవి, జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మార్వోలు శ్రీనివాస్, కమలాద్రి లతో కలిసి మెదక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సిసి రోడ్ల నిర్మాణం

నవతెలంగాణ- కొల్చారం



గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ కొల్చారం మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కొల్చారం మండలంలోని కోనాపూర్, మాందాపూర్ గ్రామాలకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామానికి రూ.5 లక్షల చొప్పున మంజూరైన నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి ముఖ్య నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు సీసీ రోడ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో బడా కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తూ వేలకోట్ల రూపాయలు దోపిడీ చేశారని విమర్శించారు. శాసనసభ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పడడం ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అంచెలంచెలుగా అమలు చేస్తున్న విషయం తెలిసిందేనన్నారు. ఇందిరమ్మ రాజ్యం ద్వారా ప్రతి ఇంట వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, జడ్పీటీసీ మేఘాల, కాశీనాథ్, మోత్కు మల్లేశం, కన్నారం రమేష్, కోనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి మల్లేశం, జనార్దన్ రెడ్డి, నాయకులు మాణిక్య రెడ్డి, గొండ కృష్ణ, ఏర్పుల రమేష్, అంజా గౌడ్, కిష్టయ్య, చిలుక ప్రభాకర్, వెంకట్ గౌడ్, అల్లి చందు, రాజు, లింగాపురం యాదగిరి, సంబ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఏ ఈ ఇర్ఫాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొమ్మ బొరుసు స్థావరాలపై పోలీసుల దాడి

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

హవేలి ఘనపూర్ మండలంలోని వాడి శివారులో మంగళవారం బొమ్మ బొరుసు స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో కామారెడ్డి ప్రాంతానికి చెందిన ఏడుగురిని అదుపులోకి తీసుకోగా, వారి వద్ద రూ.12 వేల నగదు దొరికినట్లుగా ఏఎస్ఐ సమీఉద్దీన్ తెలిపారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చేగుంట



ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చేగుంట మండలం కిష్టాపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కురుమస్వామి (3) ఆర్థిక ఇబ్బందుల వలన, చేసిన అప్పులు తీర్చే మార్గం లేక తీవ్ర మనస్తత్వంతో తన వ్యవసాయ పొలం వద్ద వేప చెట్టుకు వారితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య కురుమ మౌనిక ఫిర్యాదు మేరకు ఎస్సై బాలరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన బ్యాగరి బూదయ్య (43)గత ఆరు నెలల నుంచి అల్సర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సిద్దిపేటలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నా ఫలితం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది బూదయ్య ఇంట్లో ఎవరు లేనప్పుడు తన ఇంట్లో వైర్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి బ్యాగరి రామవ్వ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .

భర్తతో గొడవ పడి వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-నార్సింగి



చీటీ డబ్బుల విషయంలో భార్య భర్తల మధ్య గొడవ జరిగి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి మండలంలోని భీమ్ రావు పల్లి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. నార్సింగి ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని భీమ్ రావు పల్లి గ్రామానికి చెందిన ఇప్పకింది కలమ్మ (40) తన భర్త ఇప్పకింది రాములుతో చీటీ డబ్బుల విషయమై రాత్రి గొడవ పడి, తెల్లవారు జామున ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలికి కూతురు. కొడుకు ఉన్నారు. భర్త రాములు ఫిర్యాదు మేరకు నార్సింగి ఎస్ఐ కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆసుపత్రి తరలించి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

జెడ్పిటిసి రమేష్ గౌడ్
నవతెలంగాణ-వెల్దుర్తి



మండలంలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జెడ్పీటీసీ రమేశ్ గౌడ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. మండల పరిధిలో ధర్మారం, దామరంచ, కుకునూరు యశ్వంతరావుపేట, బస్వాపూర్, రామయ్య పల్లి శెట్టిపల్లి బండపోసంపల్లి గ్రామాల్లో జెడ్పిటిసి రమేష్ గౌడ్ భూపాల్ రెడ్డిలతోపాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు శంకుస్థాపన గావించారు. త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు సిసి రోడ్‌లు ఏర్పాటులో నాణ్యత ప్రమాణాలు పాటించి పది కాలాలపాటు పటిష్టంగా ఉండడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి అశోక్ గౌడ్, గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి మహేందర్ రెడ్డి రాజ గౌడ్ మల్లేశం గౌడ్ నారాయణ నరేందర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ పాల్వంచ శేఖర్ ఏ ఈ పి ఆర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి చక్కని పాఠాలు బోధించారు.. కలెక్టర్‌గా విష్ణుజిత్.. డీఈఓ గా అరవింద్.. ఎంఈఓ అక్షిత రెడ్డి. ప్రిన్సిపల్ హిమజ బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యాయులుగా శ్రీనిధి మన్విత.. శిరీష. అక్షర .శ్రీమాన్. ప్రవళిక . హర్షిత్. సాయి చరణ్. మనోహర్. మోక్షిత్. నాగరాజు. మణికంఠ. వర్ధిని.. చందన ..సుశాంత్ ..అశ్విన్.. ఆర్యన్.. చరణ్.. హర్షవర్ధన్.. ప్రణవి. శ్రీజాన్. అభిషేక్..లు వ్యవహరించారు .... ప్రతిభ కనబరిచిన వారికి ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా బహుమతులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిట్టలాక్ష్మప్ప... వసుంధర. ఇందిరా. అనురాధ. సుజాత. వనజ. రేణుక. స్రవంతి. నిర్మల. సునీత .ప్రియాంక .నవనీత. శీలా..విజయ.. జ్యోతి .కుబేర్.. విలాస్.. రవి .కృష్ణ.. తదితరులు పాల్గొన్నారు.

ఫూలే దంపతుల ఆశయాలను కొనసాగించడమే లక్ష్యం

- బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెద్దొల్ల శ్రీనివాస్ యాదవ్
- ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-బెజ్జంకి



ఫూలే దంపతుల ఆశయాలను కొనసాగించడమే ధ్యేయంగా ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతిఒక్కరూ తోచిన సహాయం అందజేయాలని బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెద్దొల్ల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల,బాలుర ప్రభుత్వోన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి జనాగం శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు లింగాల బాబు, బోధన సిబ్బందితో కలిసి పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. మండలంలోని ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులందరికి పరీక్షా సామాగ్రి పంపిణీ చేయనున్నట్టు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలు



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ ప్రభుత్వం సికింద్రాబాద్ లోని పేరెడ్ గ్రౌండ్ లో నిర్వహించిన మహిళా శక్తి కార్యక్రమానికి మర్కుక్ మండల మహిళ సంఘాల సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జరోద్దిన్, ఐకెపి ఎపిఎం కిరణ్,సిసిలు కవిత ,రమేష్,హరిచంద్,నాగరాజు,వివోఏలు,మహిళ సంఘాల సభ్యులు, మహిళలు,తదితరులున్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ- కొండపాక



మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులందరికీ వివిధ గ్రామాలలో గత ఐదు నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేసి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ కేటగిరీలలో కొనసాగుతున్న కార్మికులందరికీ పాత పద్ధతిలో యధావిధిగా కొనసాగించాలని కోరారు. గత ప్రభుత్వంలో 44 రోజులు సమ్మె చేసిన సందర్భంగా సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడినా నేటికీ సమస్యలు పరిష్కరించకుండా కా లయాపన చేయడం సరి కాదన్నారు. కార్మికులందరికీ పెండింగ్లో ఉన్న ఐదు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సబ్బులు,నూనెలు, దుస్తులు,చెప్పులు, ఇతర పనిముట్లు ప్రతినెల ఇవ్వాలని కార్మికులందరికీ ఐదవ తారీకు లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్ట వలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఏ.బాల్ నర్సయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరుట్ల నర్సింలు ,జాలిగామ ప్రభాకర్ రాజు రాజయ్య తదితరులు పాల్గొన్నారు

మర్కుక్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్ అన్నారు. మంగళవారం మర్కుక్ రైతు వేదికలో రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. రైతు నేస్తం ప్రతి మంగళవారం రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా అవగాహన నిర్వహిస్తామని తెలిపారు. రైతులు ఎక్కువ సంఖ్యల్లో ఆయా క్లస్టర్ పరిధిలో గల వీడియో కాన్ఫరెన్స్ కలిగిన రైతు వేదికల నందు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డా. సుచరిత,. డా. శ్రీనివాస్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ జగిత్యాల డా. ప్రగతి కుమారి, ఐఎఎస్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రైతులకు పలు సలహాలు సూచనలనుచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి ,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రజినీ కాంత్, విష్ణు వర్ధన్,అశ్విని ,తుమ్మ కృష్ణ, సుధాకర్ రెడ్డి, రైతులు,తదితరులున్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పరిశీలించారు. హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ చెరువు విస్తీర్ణం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు ఎస్టిమేట్ చేయాలని ఇరిగేషన్ ఈ ఈ రాములు , టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డిఇ విద్యాసాగర్‌ను ఆదేశించారు. హుస్నాబాద్ లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, నూతనంగా నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించారు .ఏయే కోర్సుల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కళాశాల ప్రిన్సిపాల్ బిక్షపతి ని అడిగి తెలుసుకున్నారు. నూతన భవనంలోకి షిఫ్ట్ కావడానికి అవసరమైన ఎలక్ట్రిసిటీ, తాగునీరు తదితర చిన్నచిన్న పెండింగ్ పనులను పూర్తి చేయిస్తానని తెలిపారు. అనంతరం మెడికల్ కాలేజ్ నిర్మాణానికి హనుమకొండ రూట్ లో గుర్తించిన 30 ఎకరాల భూమిని పరిశీలించారు. ఆయనతోపాటు హుస్నాబాద్ తహసిల్దార్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలి

- మహిళల స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాడాలి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి అత్తిని శారద

నవతెలంగాణ-చేర్యాల



మహిళల హక్కులను హరించి వేసే బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలని, మహిళల స్వేచ్ఛ సమానత్వం రక్షణ కోసం ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి ఆత్తిని శారద పిలుపునిచ్చారు.చేర్యాల పట్టణ కేంద్రంలోని ఐద్వా కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ను శారద ఆవిష్కరించారు. అనంతరం ఐద్వా చేర్యాల పట్టణ కార్యదర్శి ఇప్పకాయల శోభ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో శారద మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం మతోన్మాద విధానాలను వేగవంతం చేసిందని విమర్శించారు. శ్రమను, శ్రమ చేసే మహిళలను గౌరవించడం లేదని మహిళా హక్కులు మానవ హక్కుల్లో భాగమే అని కాని బిజెపి ప్రభుత్వం మహిళల హక్కులను హరిస్తుందని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న శ్రామిక మహిళల చట్టాలను రద్దు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు ఇర్రి లావణ్య, నూర్జీ,భవాని, కనకవ్వ, భాగ్య,చంద్రకళ,రమ, పద్మ, పోచవ్వ, మమత,అలేఖ్య, బాలమణి,తదితరులు పాల్గొన్నారు.

విద్య సరైన మార్గానికి దారులు చూపుతుంది

- యంజెపి బాలుర గురుకుల ప్రిన్సిపాల్ బాబు

నవతెలంగాణ -దౌల్తాబాద్

విద్య భవిష్యత్తులో సరైన మార్గంలో ప్రయాణించేందుకు దారులు వేస్తుందని మహాత్మ జ్యోతి బాపు పూలే విద్యాలయం లింగరాజు పల్లి ప్రిన్సిపాల్ బాబు అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో విద్యార్థులకు భారత రాజ్యాంగం గణతంత్ర రాజ్యం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంగళవారం బహుమతులను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ విద్య జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగం పై అవగహన పెంపొందించుకొవాలన్నారు. అన్ని రకాల అసమానతలను వివక్షలను రద్దు చేసి సమానత్వం భావనను పెంపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, పిఇటి వెంకట్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు.

విజయ సంకల్ప సభకు తరలిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-మర్కుక్: హైదరాబాదులో నిర్వహిస్తున్న అమిత్ షా విజయ సంకల్ప సభకు బిజెపి మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అధ్వర్యంలో బిజెపి శ్రేణులు మంగళవారం బారీగా తరలారు.ఈ సందర్భంగా ఆయన జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్ గుప్త, తాడురి మహేష్ గౌడ్, రాజు,శ్రీకాంత్ రెడ్డి, మైసిగారి బాలకష్ణ, కొండ బాలు,చంద్రం, సంతోష్, కిషోర్ రెడ్డి ,నర్సింగ్, దాసు,రాజు ,శ్రీకాంత్,మహేందర్ ,గోపాల్,శ్రీనివాస్, కార్యకర్తలు,తదితరులున్నారు

చెరువులు, కుంటలు నింపాలని సీపీఐ(ఎం) ధర్నా

- ఎండిపోతున్న పంటలను కాపాడాలి
- సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా
- తహసిల్దార్‌లకు వినతిపత్రాల అందజేత







నవతెలంగాణ-చేర్యాల

తపాస్‌పల్లి డ్యామ్ నీటితో చేర్యాల మండలంలోని గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటలను నింపి ఎండిపోతున్న రైతుల పంటలను కాపాడాలని సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎండి. సమీర్ అహ్మద్ ఖాన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో చెరువులు, కుంటలు గతంలో వర్షాధారంగా నిండిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఎండల ప్రభావంతో చెరువులు, కుంటలలో నీరు తగ్గిపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయని తెలిపారు. బోరు బావుల్లో నీళ్ల లేక రైతుల వరి పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. చెరువులు, కుంటలు నింపే అవకాశం ఉన్నప్పటికీ ఇరిగేషన్ అధికారులకు, ప్రభుత్వానికి ముందుచూపు లేని కారణంగా ఈ ప్రాంతంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని, దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని కోరారు.కరువు నివారణ చర్యల్లో భాగంగా తపాస్‌పల్లి డ్యాం ద్వారా చెరువులు కుంటలు నింపకుండా అధికారులు ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తే గ్రామ గ్రామాన రైతులంతా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండ కింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, రాళ్ల బండి నాగరాజు, మోకు దేవేందర్ రెడ్డి, నాగపురి కనకయ్య, దర్శనం రమేష్, రేపాక కుమార్, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, ఆముదాల నర్సిరెడ్డి, రాళ్ల బండి భాస్కర్, ఎండి.అజ్గర్, ఇప్పకాయల శోభ, ఎస్ డి. ఇస్మాయిల్, గర్నపల్లి చంద్రం, గుండ్ర రవీందర్,మేర్గోజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) కొండపాక మండల కమిటీ డిమాండ్

నవతెలగాణ - కొండపాక

తపస్‌పల్లి రిజర్వాయర్‌ను దేవాదుల పైపులైన్ ద్వారా నింపి కొండపాక మండలంలోని గ్రామాలకు కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరము తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఉమ్మడి మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి వరి పంటలు వేయడం జరిగిందన్నారు ఆ వరి పంటకు రకరకాల రోగాలు రావడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పంటలు చేతికొచ్చే దశలో ఎండలు తీవ్రత పెరిగి భూగర్భ జలాలు అడుగంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. తపస్పల్లి రిజర్వాయర్లో నీరు నిల్వ ఉంచుకుంటే ఈరోజు రైతులకు బాధ తప్పేది అన్నారు ప్రాజెక్టుల ద్వారా రైతులకు ఎంతో ఉపయోగమని ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రాజెక్టులపై అనేక ఖర్చులు పెడుతున్నా వాటిని నింపడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తపస్పల్లి రిజర్వాయర్ ద్వారా కొండపాక మండలంలోని అన్ని చెరువులు కుంటలు నింపాలని అన్నారు వెలికట్ట, అంకిరెడ్డిపల్లి,బంధారం,ధర్మాదుద్దెడ,విశ్వనాథ్ పల్లి-రవీంద్ర నగర్,గ్రామాలకు కాల్వలు తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొమురవెల్లి కనకయ్య,తాటోజు రవీంద్ర చారి,జె.ప్రభాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి ముడోజు కనకాచారి. నాయకులు మిసా అయిలయ్య,కొమురయ్య, గడ్డిమీది అయిలయ్య,నర్సయ్య, రాజు, పాల్గొన్నారు

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని లద్నూరు రిజర్వాయర్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాల్లోని చెరువులు, కుంటలు, నింపాలని సీపీఐ(ఎం) పార్టీ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ అనంతరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ మాట్లాడుతూ..ఎండలు ముదురుతుండడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి. బోరుబావులు ఎండిపోతున్నాయని ఆయన అన్నారు. దీంతో రైతులు వేసుకున్న వరి చేనులు ఎండిపోతున్నాయని ఆయన తెలిపారు. లద్నూరు రిజర్వాయర్ను దేవాదుల ద్వారా నీరు నింపి కాలువల ద్వారా మండలంలోని అన్ని గ్రామాల్లోని చెరువులు, కుంటలను, నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, మండల నాయకులు ఎండి షఫీ, పిట్టల నరేష్, జక్కుల ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, బోడపట్ల మహేష్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొందరి స్వార్థం రైతుల పాలిట శాపం

- సాగునీరు కోసం రైతులు భగీరథ ప్రయత్నం
- సాగుచేసిన పంట ఎండుతుంటే తట్టుకోలేని అన్నదాతలు
- కాల్వ పనులు ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి







నవతెలంగాణ-దౌల్తాబాద్

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని దౌల్తాబాద్ మీదుగా రామాయంపేట తలాపున ప్రవహిస్తున్న కాలువ కోసం పంట పొలాలను రైతులు వదులుకున్నా ఫలితం మాత్రం కొంతమంది స్వార్థపరుల నిర్లక్ష్యం వారికి శాపంగా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి..... మండల కేంద్రమైన దౌల్తాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆనుకుని ఉన్న కొత్త కుంట మిషన్ కాకతీయ నుంచి నీటిని నీటి పారుదల శాఖ అందించకపోవడంతో అన్నదాతల ఆశలు ఆడియాశలయ్యాయి. స్థానికంగా ఉన్న గ్రామస్థాయి నాయకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల కాలువ పనులు ఆదిలోనే ఆగాయి. రైతులు కొత్త కుంటలో నీళ్ల ఉంటే బోరు బావులు పోస్తాయని ఉద్దేశంతో రైతులు సుమారుగా 500 ఎకరాలు వరి సాగు చేయడం జరిగింది. నాట్లు వేసి ముదురు కలుపులు అయిన వెంటనే ఒకేసారి బోరు బావులు వెనక్కి తగ్గడంతో సాగుచేసిన వరి పూర్తిగా వాడేపోయే దశకు చేరుకోవడంతో అన్నదాత అయోమయానికి గురవుతున్నారు..రైతులు ఎకరానికి కొంత డబ్బును పోగుచేసుకొని తాత్కాలికంగా పంటను రక్షించేందుకు శ్రీ రామదాసు చెరువు నుండి చెరువు కాలువను 4 రోజులపాటు మరమ్మతులు చేపట్టి భగీరథుని ప్రయత్నాలు చేసి కొత్త కుంటను నింపుకొని సాగుచేసిన పంటను కాపాడుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ కుమార్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, నీటిపారు శాఖ మంత్రివర్యులు చొరవ చూపి గతంలో మంజూరైన చిన్న చిన్న కాలువ పనులను వెంటనే పనులు ప్రారంభించాలని అన్నదాతలు ప్రభుత్వానికి చేశారు.

పిల్ల కాలువలు పున్నప్రారంభం అయ్యేనా?

దౌల్తాబాద్ మండలంలోని పై భాగం నుండి కొండపోచమ్మ రిజర్వాయర్ కాలువలు ప్రవహిస్తున్నాయి. కింది భాగము నుండి మల్లన్న సాగర్ కాలువలు ప్రవహిస్తున్నప్పటికీ మండలంలోని చెరువులను నింపడం కోసం చిన్న కాలువలు మంజూరు అయ్యాయి. అయితే అప్పటి ప్రభుత్వం చెరువులకు అనుసంధానం చేసి పిల్ల కాలువలను నిర్మాణం చేయకపోవడంతో తలాపున రెండు కాలువలు ప్రవహిస్తుంది.అన్నదాతలకు సాగునీరు అందించడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతులు సాగు చేయడం కోసం పిల్లకాలువలను నిర్మాణం చేసి అన్నదాతల ఆకలి తీర్చాలని మేధావులు తెలిపారు.

స్వేచ్ఛ సమానత్వమే భారత రాజ్యాంగ లక్ష్యం

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-రాయపోల్

దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం మానవత్వమే భారత రాజ్యాంగ లక్ష్యమని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి .శంకర్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగం పై డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ చదువుతూనే సమాజంలో విలువ, గౌరవం ఉంటుందని పేద ధనిక తేడా లేకుండా భారత పౌరులందరికీ ఉచిత నిర్బంధ విద్య అందించడం ప్రభుత్వ కర్తవ్యమని, విద్య అనేది డా. బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా భారత ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. పాఠశాలలో కుల, మత, లింగ భేదం, రంగు, ప్రాంతం పేరుతో తేడాలు చూపించవద్దన్నారు.విద్యార్థులు చదువు పై దృష్టి సారించి జ్ఞానాన్ని పెంపొందించుకొవాలన్నారు.తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని ఉపాధ్యాయులు బోధించే విద్యా బోధనలను వినమ్రంగా అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. వినయం విధేయత క్రమశిక్షణ ఉంటేనే విద్యార్థులకు విద్యాజ్ఞానం బోధపడుతుందని అన్నారు. అనంతరం విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూమి డబ్బులు ప్రభుత్వం ఇప్పించాలి

- ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి



నవతెలంగాణ-మర్కుక్: ఆలయ భూమి డబ్బులు ప్రభుత్వం ఇప్పించి,ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్త, ఆలయ ప్రధాన అర్చకులు గుండం భట్ల వెంకట నరసింహ శర్మ,గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ కోరారు. మంగళవారం అంగడికిష్టాపూర్ లోని ఉమా మహేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ,గ్రామస్తులతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఆలయ పురాతనమైన ఆలయమని,వర్షాకాలంలో వర్షాలు కురిసినప్పుడు గర్భగుడి,అంతరాలయం, మండపం, అర్ధ మండపం కురుస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. వర్షాలకు ఎప్పుడూ కూలిపోతుందోని భక్తులు భయం చెందుతున్నరన్నారు. ఈ ఆలయానికి 25 ఎకరాల భూమి ఉందని, అందులో కొండపోశమ్మ ప్రాజెక్టు ప్రధాన కాలువకు ఉమామహేశ్వర ఆలయ భూమి నుండి 3 ఎకరాల 20 గుంటల భూమి పోయిందన్నారు.ఈ భూము పరిహారం డబ్బులు ప్రభుత్వం దగ్గరనే ఉన్నయన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని డబ్బులను గుడికి ఇవాకవలని వారు కోరారు. దీంతో ఆలయ పున:నిర్మాణానికి ఎంతో దోహదపడుతుందన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తోసుకుపోయి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల గోవర్ధన్ రెడ్డి, జవహర్ నగర్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ గుప్తాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గుప్త, గుడాల నరేష్ గుప్త, గుడాల అశోక్,బల్లి నాగరాజు,సుదర్శన్ గౌడ్, రాముగౌడ్, అంజనేయులు,వెంకటేష్,నాయకులు మీసాల శ్రీనివాస్ రెడ్డి, మోహన్ పంతులు,బల్లి నాగరాజు, కె.శ్రీనివాస్ రెడ్డి, యాదవరెడ్డి,గోవర్ధన్ రెడ్డి, రుక్మారెడ్డి,సుదర్శన్ గౌడ్,రాముగౌడ్,కుమ్మరి కనకయ్య, ఆర్.నాగరాజు, లింగని నాగరాజు,అంజనేయులు,వెంకట్, తిరుపతి, లక్ష్మణ్, తదితరులున్నారు.

కుల అహంకార చర్యలు మానుకోవాలి

- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం రమేష్



నవతెలంగాణ-చేర్యాల: యాదగిరిగుట్టలో సోమవారం దళిత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను చిన్న బల్లపై కూర్చోబెట్టడం హేయమైన చర్య అని, దీనిని కాంగ్రెస్ నాయకులు సమర్ధించుకోవడం సిగ్గుమాలిన చర్య అని కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం రమేష్ అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో మంగళవారం కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ముస్త్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రమేష్ మాట్లాడుతూ ఇది ముమ్మాటికి కులం అహంకార చర్య అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. పిఎస్ఎమ్ జిల్లా కార్యదర్శి నాగపురి కనకయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు సైన్స్ ల్యాబ్

- సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటుకు రూ కోటి 8 లక్షలు మంజూరు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్ధిపేట నియోజకవర్గంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు కు రూ కోటి 8 లక్షల నిధులు మంజూరు అయినట్టు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గం లోని 8 ప్రభుత్వ పాఠశాల లలో సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ల్యాబ్ ఏర్పాటుకు రూ 13 లక్షల 50 వేల తో ఒక తరగతి రూమ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లో సిద్దిపేట రూరల్ మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాల పుల్లూరు , చిన్నకోడూర్ మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాల విఠలా పూర్ , మాచాపూర్, రాముని పట్ల, నంగునూర్ మండలం లోని జిల్లా పరిషత్ పాఠశాల అంక్షాపూర్ , నారాయణ రావు పేట మండలం లో జిల్లా పరిషత్ పాఠశాల గుర్రాల గొంది , సిద్దిపేట పట్టణం లో ప్రభుత్వ హైస్కూల్ నాసర్ పురా ఉర్దూ మీడియం , ప్రభుత్వ న్యూ హైస్కూల్ లలో ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. సైన్స్ ల్యాబ్ ఏర్పాటుతో విద్యార్థులకు సైన్స్ పాఠాల పై అవగాహన పెరుగుతుందన్నారు.

గాగిల్లాపూర్‌లో ఘనంగా శివ కళ్యాణం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని గాగిలాపూర్ శివాలయంలో ధ్వజస్తంభం, నాగ సుబ్రహ్మణ్యస్వామి, విగ్రహ ప్రతిష్టాపన ఆరవ వార్షికోత్సవంలో భాగంగా తెల్లవారుజామున శివునికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, తాజా మాజీ ఉప సర్పంచ్ మేక మాధవి గోపాల్, రేబర్తి పిఎసిఎస్ డైరెక్టర్ మేక మల్లేశం ,పూజల బుచ్చయ్య, పాల్గొన్నారు

చెన్న రాజుకు సన్మానం

నవతెలంగాణ-దౌల్తాబాద్



గురుకుల ఉపాధ్యాయుడిగా ఎంపికైన శౌరిపూర్ గ్రామానికి చెందిన కవి, రచయిత, జర్నలిస్టు చెన్న రాజుకు ను డిబిఎఫ్ అధ్వర్యంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్నగారి శంకర్ మంగళవారం సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో చదువుకొని పోటి పరీక్షలో విజేతగా నిలిచి ఆదర్శంగా నిలిచాడన్నారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

కూటిగల్ సమ్మక్క సారలమ్మ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలంలోని కూటిగల్ సమ్మక్క సారలమ్మ హుండీని మంగళవారం లెక్కించినట్లు జాతర కమిటీ చైర్మన్ కొండూరు శ్రీనివాస్, విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమ్మక్క సారలమ్మ జాతర హుండీ ఆదాయం 1,04,511 రూపాయలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ కమిటీ సభ్యులు ,గ్రామస్తులు, పాల్గొన్నారు.

వైన్ షాప్ ముందు సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ నిరసన



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలోని సత్య వైన్స్, ముందు సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్మన్ కొండూరి శ్రీనివాస్ మాట్లాడుతూ..కూటిగల్ గ్రామంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతుందని ఆయన తెలిపారు. జాతరలో భాగంగా టెంకాయ, మద్యం, ఇతరత్రా వేలం పాటలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. వేలంపాటలో భాగంగా సత్య వైన్స్ యజమాని సమ్మక్క సారలమ్మ జాతర కోసం. రెండు లక్షల రూపాయలు గ్రామపంచాయతీకి ఇస్తానని చెప్పి జాతర ముగిసిన కూడా ఇప్పటివరకు ఇవ్వడంలేదని ఆయన తెలిపారు. దీనిపై మంగళవారం ఉదయం వైన్ షాప్ ముందు నిరసన తెలిపినట్లు ఆయన తెలిపారు. వైన్ షాప్ ముందు సమ్మక్క, సారలమ్మ జాతర కమిటీ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలుసుకున్న ఏఎస్ఐ జిల్లా జగదీష్ అక్కడికి చేరుకొని గ్రామస్తులను సముదాయించి వైన్స్ యజమానిని, సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ సభ్యులను గ్రామస్తులను పోలీస్ స్టేషన్ కు పిలిపించారు

నర్సారెడ్డిని విమర్శించే స్థాయి గుప్తాకు లేదు

- తమ్మల శ్రీనివాస్



నవతెలంగాణ ములుగు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డిని విమర్శించే స్థాయి గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తాది కాదని మామిడియాల గ్రామానికి చెందిన తమ్మల శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ బైలంపూర్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మల శ్రీనివాస్ మాట్లాడారు. తనకు మండల పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు ఓర్చుకోలేక ఇష్టం వచ్చినట్టు గంగిశెట్టి శ్రీనివాస గుప్త మాట్లాడుతున్నాడన్నాడు. ఇప్పటికైనా గ్రూపు రాజకీయాలు చేయొద్దని తమ్మల శ్రీనివాస్ సూచించారు. ఈ సమావేశంలో ములుగు రమేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కర్ణాకర్ గౌడ్, ఎడ్ల పోచయ్య, బూరం గణేష్ యాదవ్, వంటిమామిడి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలి

- అధికారులు సమావేశానికి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయి
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా చూడాలి
- ఎంపీపీ శ్రీదేవి రామచంద్రరావు



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

గ్రామాలలో నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ శ్రీదేవి రామచంద్రరావు అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా వివిధ మండల శాఖ అధికారులు తాము సాధించిన ప్రగతి నివేదిక ప్రజా ప్రతినిధుల ముందు వివరించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు బంధు నాలుగు ఎకరాల లోపు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యాఅధికారి మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం నేపథ్యంలో మండలంలో మూడు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ పశువులకు గాలి కుంట వ్యాధి సోకుతుందని దీనివల్ల ఒక పశువు నుండి మరో పశువుకు వ్యాధి సోకకుండా నివారణ చర్యలు చేపట్టాలని, టీకా వేయించాలని అన్నారు. అదేవిధంగా ఎంపిటిసి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా గృహజ్యోతి 200 యూనిట్లు వరకు జీరో బిల్లు రావడంలేదని దీనివల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఏఈ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో గృహ జ్యోతి జీరో బిల్లు రాక పోతే ఎంపిడిఓ కార్యాలయంలో వెళ్లి తప్పులు ఉంటే సరి చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా బండ చర్లపల్లి రావురుకుల గ్రామాలలో ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా రావడంలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ పథకాలు అందించాలని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మండల మహిళ అధికారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యాదయ్య, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఎంపిటిసిలు ఎర్ర ఎల్లం, బాబు, లత, స్పెషల్ అధికారులు మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ అంగడి వేలం రూ.1,20,26000

- ఫలించని సిండికేట్ ప్రయత్నాలు
- రికార్డు స్థాయిలో పలికిన అంగడి వేలం
- మున్సిపాలిటీకి అదనంగా రూ.40.26 లక్షలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో ప్రతి శుక్రవారం జరిగే వారసంత అంగడి వేలం రూ 1 కోటి 20 లక్షల 26 వేల రూపాయల వేలంతో ఎన్నడు లేని విధంగా రికార్డు స్థాయిలో వేలం పాట జరిగింది. మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన చేపట్టిన శుక్రవారం వారసంత వేలంపాట వేశారు. 23 మంది కాంట్రాక్టర్లు వేలంపాటకు పేర్ల నమోదు చేసుకోగా 21 మంది హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన వేలంపాట రెండు గంటల వరకు కొనసాగింది. అంగడివేలనికి వివిధ జిల్లాల చెందిన కాంట్రాక్టర్లు, స్థానిక కాంట్రాక్టర్ లు వేలంపాటలో పాల్గొని అంగడివేలాన్ని రికార్డు స్థాయికి పెంచారు. గతంలో కాంట్రాక్టర్లు సిండికేట్ అయి గతంలో కేవలం రూ 88 లక్షలకు మాత్రమే టెండర్ వేశారు. దీంతో గత ఏడాది అంగడి వేలంలో రూ .40 లక్షల వరకు మున్సిపాలిటీకి నష్టం తీసుకువచ్చారు. ఈసారి సిండికేట్ ప్రయత్నాలు జరిగినప్పటికీ కాంట్రాక్టర్ల మధ్య ఒప్పందం కుదరకపోవడంతో గంగాధరకు చెందిన శ్రీనివాస్ అనే కాంట్రాక్టర్ రూ. 1,20,26000లకు టెండర్ వేలాన్ని సాధించుకున్నాడు. గత 10 సంవత్సరాల కాలంలో లేనివిధంగా అంగడి వేలం రికార్డు స్థాయిలో పలకడం ఇదే మొదటిసారి. ఈసారి మున్సిపాలిటీకి మరో రూ. 40.26 లక్షలు అదనంగా రావడం పట్ల వర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజులలో అంగట్లో అన్ని సౌకర్యాలు కల్పించి వారసంత అంగడి ఆదాయాన్ని పెంచాలని పట్టణ ప్రజలు ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాగుల రజిత , వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఖేలో ఇండియా క్రీడాకారులు



నవతెలంగాణ-సిద్దిపేట

8వ అంతర్ జిల్లా మౌంటైన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ 2024 పోటీలలో సిద్దిపేట ఖేలో ఇండియా సెంటర్ క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ సంజీవ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 9, 10న రామాయంపేట వద్ద పోటీలు జరిగినట్లు తెలిపారు. అండర్ 16 అమ్మాయిల విభాగంలో పి.రవళి టైమ్ ట్రయల్ 6.5 కి.మీ గోల్డ్ మెడల్, మాస్ స్టార్ట్ 15 కి.మీలో గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. అండర్ 14 మహిళల విభాగంలో రిజ్వానా బేగం టైమ్ ట్రయల్ లో రజిత పతకం, డి.వర్షిత (మాస్ స్టార్ట్ 6.5 కి.మీ) కాంస్య పతకం, బి.అర్చన 4వ స్థానం, అండర్ 16 విభాగంలో కె.హర్షిత(మాస్ స్టార్ట్) రజత పతకం, కాంస్య పతకం, పి.అంకిత (మాస్ స్టార్ట్) కాంస్య పతకం, అండర్ 14 అబ్బాయిల విభాగంలో టి టి లో జి.సుప్రీత్ 6.5కి.మీలో 4వ స్థానం, అండర్ 16 అబ్బాయిల విభాగంలో టి టి లో కె.పవన్ 4వ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మెన్ విభాగంలో బోనగిరి శివ టి టిలో బంగారు పతకం, మాస్ స్టార్ట్ కాంస్య పతకం, కె.లక్ష్మీనారాయణ మాస్ స్టార్ట్ సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ క్రీడాకారులు పాత సైకిళ్లతోనే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం జరిగిందని, వీరికి అడ్వాన్స్ సైకిల్స్ ఉంటే జాతీయ స్థాయి పోటీల్లో కూడా సిద్దిపేట జిల్లాకు మెడల్ సాధిస్తారని అన్నారు. ఎవరైనా దాతలు వీరికి ఆర్థిక సహాయం అందించి, చేయూతను అందించాలని కోరారు. వీరిని డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ నాగేందర్, స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ సాయిరాం , గర్ల్స్ హై స్కూల్ పి డి సుజాత, ఎస్టీ హాస్టల్ వార్డెన్ మాధవి, సైకిల్ అసోసియేషన్ ప్రతినిధులు బండారిపల్లి శ్రీనివాస్, జంగపల్లి వెంకట నరసయ్య , ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ రామేశ్వర్ రెడ్డి, స్విమ్మింగ్ కోచ్ ప్రవీణ్, పిడి భరత్ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

దళిత, గిరిజనులకు అదనంగా లక్ష హామీ ఇచ్చిన సీఎం



నవతెలంగాణ -గజ్వేల్

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో లబ్ధిదారులకు రూ ఐదు లక్షలను విడతల వారీగా లక్ష రూపాయల చొప్పున విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ తెలిపారు. మంగళవారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ముందుగా అన్ని సామాజిక వర్గాలకు. రూ ఐదు లక్షల చొప్పున రుణం ఇవ్వాలని భావించినప్పటికీ దళిత గిరిజనులకు అదనంగా లక్ష రూపాయలు ఇవ్వాలనేది ఆలోచన చేయడం మంచి విషయం అన్నారు. దళిత గిరిజనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభిమానం చూపారని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో గూడు గుడిసె ఉన్నవారిని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఇప్పటికే గుర్తించి సిద్ధంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పేదల కోసం నర్సారెడ్డి కృషి చేస్తున్నారని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పేదలకు న్యాయం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని 9 మండలాల్లో నిరుపేదలను గుర్తిస్తున్నారని అదేవిధంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించి సొంత ప్లాటు స్థలం ఉంటే వెంటనే మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం అభినందనీయమన్నారు.

కష్టపడి చదివి పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- డీఈవో శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ -నంగునూరు

కష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సిద్దిపేట డీఈఓ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారికి స్వాగతం పలికి పేరేడ్ కమాండర్స్ చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఎక్కువ మంది విద్యార్థులు పది జీపీఏతో పాటు వంద శాతం ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న అభివృద్ధిని చూసి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాల సుందరీకరణ కోసం లక్షా యాభైవేల రూపాయలను ఆర్థిక సాయం అందించిన విద్య కమిటీ చైర్మన్ వెంకన్నను పాఠశాలకు పిలిపించి శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యా కమిటీ చైర్మన్ గురించి మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రభుత్వ బడులు బలోపేతం దిశగా ఉన్నాయన్నారు. డీఈవో శ్రీనివాస్ రెడ్డిని ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డితో పాటు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా సతీష్ కుమార్



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన బండి సతీష్ కుమార్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మండల కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లా నాయకులు నాయిని నరోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

అంగన్వాడి కేంద్రాలలో సీసీ కెమెరాలు పెట్టొద్దు



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

అంగన్వాడి కేంద్రాలలో లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ తొలగించాని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి, అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎం పద్మ మాట్లాడుతూ. అంగన్ వాడీ కేంద్రాలకు ఒకపూట బడితో పాటు మే నెలంతా టీచర్స్, హెల్పర్స్కు సెలవులివ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేశామన్నారు. సమ్మెకాలపు వేతనాలు, ప్రమాద బీమా, టీ ఏ, డి ఏ లు మే నెల సెలవులు ఆన్లైన్లో ఒకే యాప్ మీద ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, పద్మ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మూఢనమ్మకాలను విశ్వసించవద్దు



నవతెలంగాణ-కోహెడ

విద్యార్థులు మూఢ నమ్మకాలను విశ్వసించవద్దని కోహెడ ఎస్సై సిహెచ్. తిరుపతి అన్నారు. మంగళవారం జిల్లా కమీషనర్ అనురాధ ఆదేశాల మేరకు మండలంలోని తంగళ్ళపల్లి కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్య అవశ్యకత - మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశాలపై అవగాహన సదస్సును ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై తిరుపతి హాజరై మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమన్నారు. స్త్రీ విద్యతో దేశ అభివృద్ధి సాధ్యమని, విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ దయ్యాలు, భూతాలు, మంత్రాలు బూటకమన్నారు. సైన్స్‌ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడపాలని, విద్యార్థి దశలోని ఉన్నత చదువులతో తల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతిపై కిరోసిన్‌తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి గడియారాన్ని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం, లాంటి అనేక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, కానిస్టేబుల్‌లు రమేష్‌నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని దినసరి కూలీ దుర్మరణం

- 2 కి.మీ దూరం ద్విచక్ర వాహనాన్ని ఈడ్చికెళ్లిన లారీ




నవతెలంగాణ-రాయపోల్: ఊరూరు తిరుగుతూ పాత ఇనుపసామాను సామాగ్రిని పోగు చేసుకుంటూ దినసరి కూలీగా జీవనం సాగించే వ్యక్తిని వెనుక నుండి వచ్చి లారీ ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన అంకిరెడ్డి పల్లి గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కొంగరి యాదయ్య (55) గ్రామాలలో తిరుగుతూ (స్క్రాప్) పాత ఇనుపసామాను పోగుచేసుకుని గజ్వేల్‌లో విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటాడు. అతని భార్య భూలక్ష్మి బీడీ కార్మికురాలుగా కుటుంబ పోషణకు తన వంతు సహకారం అందిస్తుంది.వీరిది నిరుపేద కుటుంబం. వీరికి నలుగురు కూతుర్లు ఉన్నారు. కూతురుల వివాహం కోసం అప్పులు చేశారు.బతుకుతెరువు కోసం దినసరి కూలీలుగా మారి జీవనం సాగిస్తున్నారు. ప్రతిరోజులాగే యాదయ్య తన మోటార్ సైకిల్ టీవీఎస్ ఎక్సెల్ పై పాత ఇనుప సామాను కోసం వెళుతున్న క్రమంలో అంకిరెడ్డి పల్లి గ్రామ శివారులో వెనుక నుంచి అతివేగంగా వచ్చి లారీ ఢీ కొట్టింది.



యాదయ్య ఎడమ చేయి శరీరం నుండి పూర్తిగా విడిపోయి, తలకు కాళ్లకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా తన టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ ను రెండు కిలోమీటర్ల దూరం వరకు లారీ ఈడ్చుకెళ్ళింది. ఆ తర్వాత ఆగకుండానే లారీ డ్రైవర్ ఎక్సెల్ వాహనాన్ని తొలగించి వెళ్లిపోయాడు. పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతివేగంగా, అజాగ్రత్తగా లారీని నడుపుకుంటూ మోటార్ సైకిల్ ఢీ కొట్టి తన భర్త మృతికి కారణమైన హెచ్ఆర్ 38 ఏఏ 5229 లారీ డ్రైవర్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య భూలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు.

ఘనంగా ఉమామహేశ్వర రథోత్సవం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గల ఉమామహేశ్వర పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగవారం ఆలయ నుండి రథంపై శివపార్వతులు విగ్రహాలను కూర్చుండ బెట్టి ఊరేగించారు. రథ పై ఉన్న ఉమామహేశ్వర స్వామిని భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రాత:కాల పూజ, అభిషేకము, హవనము, చక్రతీర్థము, క్షేత్రబలి, మహా పూర్ణాహుతి, అనబ్బదము, మహాదాశీర్వచన ము, ఋత్విక్ సన్మానము, సమయానుకూలంగా ఆధ్యాత్మిక, ధార్మిక సేవా కార్యక్రమమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గుండం భట్ల వెంకట నరసింహ శర్మ,గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్,మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, ఉమా మహేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్త, ఉమా మహేశ్వర స్వామి ఆలయ కమిటి సభ్యులు కె. మహేందర్ రెడ్డి, దుద్దెడ నర్సింలు గౌడ్, లక్ష్మణ్, లింగని రాములు,మాజీ చైర్మన్ ఎం. బాల్ రెడ్డి, జవహర్ నగర్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ గుప్త , శ్రీధర్ గుప్త, గుడాల నరేష్ గుప్త, గుడాల అశోక్,బల్లి నాగరాజు,సుదర్శన్ గౌడ్, రాముగౌడ్, అంజనేయులు, వెంకటేష్, నాయకులు మీసాల శ్రీనివాస్ రెడ్డి, మోహన్ పంతులు, బల్లి నాగరాజు, కె.శ్రీనివాస్ రెడ్డి, యాదవరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రుక్మారెడ్డి, సుదర్శన్ గౌడ్, రాముగౌడ్, కుమ్మరి కనకయ్య, ఆర్.నాగరాజు, లింగని నాగరాజు, అంజనేయులు, వెంకట్, తిరుపతి, లక్ష్మణ్, తదితరులున్నారు.

రైల్వే లైను ఏర్పాటు కోసం భూసేకరణ త్వరగా చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

చిన్నకోడూరు మండలంలో రైల్వే లైన్ ఏర్పాటు కోసం భూసేకరణ, మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో కోహెడ మండలం బస్వాపూర్, హుస్నాబాద్ మండలం పందిళ్ళ వద్ద భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధరణి పెండింగ్ అప్లికేషన్స్, భూసేకరణ, రానున్న లోక్సభ ఎన్నికల సన్నద్ధతపై చర్చించి తగు ఆదేశాలు జారీచేశారు. రానున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణ కొరకు ఇబ్బంది కలగకుండా పోలింగ్ కేంద్రాలలో వసతులను సరి చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి జిల్లాకు వచ్చే ప్రజాదర్బార్ దరఖాస్తుల డిస్పోజల్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డిఓ బెన్ షాలేం, కలెక్టరేట్ ఏవో రెహమాన్, అన్ని మండలాల తాసిల్దార్లు పాల్గొన్నారు.

విజయ సంకల్ప సభకు తరలిన బిజెపి శ్రేణులు



నవతెలంగాణ- రాయపోల్: హైదరాబాద్‌లో నిర్వహించిన విజయ సంకల్ప సభకు మండల నుంచి భారీ ఎత్తున బీజేపీ శ్రేణులు తరలివెళ్లాయి. బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలకు కార్యకర్తలను, నాయకులను సన్నద్ధం చేసి దిశా నిర్దేశం చేయడానికి బూతు అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులతో అమిత్ షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేస్తూ బిజెపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలన్నారు. వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మాజీ బిజెపి మండల అధ్య క్షులు వెంకట్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షాదు ల్లా, మండల ఉపాధ్యక్షులు వెంకట గౌడ్, సీనియర్ నాయకు లు సంతోష్ రెడ్డి, స్వామి గౌడ్, మహేష్, బాలకృష్ణ, రాజు, గోపాల్, రాజు, స్వామి, సుఖేందర్ రెడ్డి, కనకయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

ఆరుబయట ప్రసవంపై స్పందించిన వైద్య సిబ్బంది

- మరో మారు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం
- అడిషనల్ డిఎంహెచ్ఓ విజయ్ నిర్మల
- డిప్యూటీ డిఎంహెచ్ఓ తూప్రాన్ అరుణశ్రీ



నవతెలంగాణ-వెల్దుర్తి

నిరుపేద మహిళ పురిటి నొప్పులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యానికి వెళితే సిబ్బంది అందుబాటు లేక హాస్పిటల్ వరండాలోనే ప్రసవించిన సంఘటన పత్రికల ద్వారా వెలుగులోనికి వచ్చింది. మంగళవారం వైద్య సిబ్బంది స్పందిస్తూ మెదక్ జిల్లా డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు అడిషనల్ డిఎంహెచ్ఓ విజయనిర్మల డిప్యూటీ డీఎం హెచ్ ఓ తూప్రాన్ అరుణశ్రీ మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రాన్ని పరిశీలించారు. సరిపోను వైద్య సిబ్బంది లేక రాత్రి డ్యూటీలో అటెండర్ ఆయా లేకపోవడం వలన డ్యూటీ ఏఎన్ఎం ఒంటరిగా ఉండడంతో పక్క ఇంట్లో సేద తీరుతుందన్నారు. ఆ సమయంలోనే పురిటి నొప్పులతో హాస్పిటల్‌కి వచ్చిన మహిళ సమాచారం తెలుసుకొని వైద్యం అందించి కాన్పు చేయడం జరిగిందన్నారు. తల్లి బిడ్డలకు క్షేమం కోసం వైద్యం కూడా చేశారని తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో లేక ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి సంఘటనలు మరోమారు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. గత కొన్నాళ్ల నుంచి ఆయాలుగా పనిచేస్తున్న ఇద్దరిని వయసుమీరడంతో పై అధికారుల ఆదేశాల మేరకు విధుల నుంచి తొలగించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఆసుపత్రిలో ఆయాలు లేక ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు. మండల కేంద్రంలో ఉన్న స్పెషల్ అధికారికి గ్రామపంచాయతీకి లేఖ రాసి ఇద్దరు ఆయాలను నియమించే విధంగా కృషి చేయాలని కోరుతున్నామన్నారు. రాత్రి వేళలో డ్యూటీ డాక్టర్ ఏఎన్ఎం ఆయాను అందుబాటులో ఉండడానికి కృషి చేస్తామన్నారు.

మహిళల హక్కుల, రక్షణకు పోరాటం

- జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

మహిళల హక్కుల రక్షణకు నిరంతరం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన్ అన్నారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిద్దిపేట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన మాట్లాడుతూ1980లో మోటూరి ఉదయం ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా సంఘం గా ఏర్పడి 1981 ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసుకొని దేశవ్యాప్తంగా ఒకటే పేరు ఉండాల ని ఉద్దేశించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘంగా ఏర్పడిం దన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు శిరీష, లక్ష్మి, మల్లవ్వ, దేవమ్మ ,లక్ష్మి, సుశీల, లక్ష్మి, తదితరులు పాల్గొనడం జరిగింది.

పిల్ల కాలువలు నిర్మించి చెరువులు కుంటలు నింపాలి



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ పిల్ల కాలువలు నిర్మించి చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రాన్ని ఆర్ఐ ఐలయ్యకు అందజేశారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నందున ప్రభుత్వం వెంటనే రిజర్వాయర్లో నీళ్ల నింపి పిల్ల కాలువల నిర్మాణం చేపట్టి వెంటనే రైతులకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పోతిరెడ్డి రాజు ,సత్యనారాయణ, బుచ్చయ్య కనకయ్య ప్రసాదు, రాజేందర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ దుండ్ర రాంబాబు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అభివృద్ధి కార్యాలయంలో సంక్షేమ అభివృద్ధి అధికారి కవితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుండ్ర రాంబాబు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 13 కళాశాలలు ఉన్నాయని, అందులో సుమారుగా 350 మంది ఎస్సీ విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. 400కు పైగా ఎస్సి విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారని, ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహాలు లేకపోవడం వల్ల ఎస్సీ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హుస్నాబాద్ లో ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహాన్ని మంజూరు చేసేలా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.

అగ్నికి ఆహుతి అయిన హరితహారం మొక్కలు



నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు అగ్నికి ఆహుతి అయిపోతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని గుంటూరుపల్లి నుండి మట్టి రోడ్డు ద్వారా వేచరేణి గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న మొక్కలు అగ్నికి ఆహుతై మాడిపోయాయి. అదేవిధంగా కడవెరుగు గ్రామ సమీపంలో పెట్రోల్ బంకు వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు కూడా అగ్నికి ఆహుతై బూడిదగా మారాయి. పర్యావరణ పరిరక్షణ పక్కకు పెడితే అధికారులకు ప్రధాన రోడ్ల పైన మొక్కలు కాలిపోయి ఉండడం కనిపించడం లేదా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొక్కలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కె.వి.ఆర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మహారాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి కల్వకుంట్ల వంశీధరావు తన సొంత డబ్బులతో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ,జామెంట్రీ బాక్స్, పంపిణీ చేశారని కె.వి.ఆర్ ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 18 నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్, తోర్నాల, చిన్న గుండవెల్లి, రాఘవపూర్, ఇర్కోడు, తదితర గ్రామాల విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజు , చెన్న స్వామిగౌడ్, దేవేందర్ రెడ్డి, గోపాల్ , దుర్గాప్రసాద్, శ్రీకాంత్ ,చంద్రం పాల్గొన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి 85 వేల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

తమ తోటి చదువుకున్న చిన్ననాటి స్నేహితురాలు పోతుగంటి మహేశ్వరి, మృతిచెందడంతో ఆమె కుటుంబానికి స్నేహితులు మేము అండగా ఉన్నామంటూ భరోసానిస్తూ మహేశ్వరి కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో కెవిపిఎస్ స్కీం కింద 85వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి ఆదుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..దూల్మిట్ట మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005-2006 తమ తోటి చదువుకున్న పోతుగంటి మహేశ్వరి ఆమె భర్త ఇటీవల మృతి చెందడంతో ఆమె కూతురు తన మేనమామ అయిన ఎర్ర రాజు, దగ్గర లింగాపూర్ గ్రామంలో ఉంటుందన్నారు. స్నేహితురాలు కూడా అకారణంగా మృతి చెందడంతో ఆమె కూతురుకు స్నేహితులం అందరం కలిసి ఆర్థిక సాయం చేసి ఆదుకున్నట్టు వారు తెలిపారు.

విద్యార్థులు కష్టపడి పదో తరగతిలో రాణించాలి



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో పదో తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని మీర్జాపూర్ మాజీ సర్పంచ్ తరాల లత మహేందర్ అన్నారు. మంగళవారం మీర్జాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కల, లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పోన్నబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ మీర్జాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 10 జీపిఏ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకంగా రూ.5 వేల నగదును అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శంకర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు సకాలంలో పూర్తి చేయండి

కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్

నవతెలంగాణ- గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు సకాలంలో పూర్తి చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 16 వ వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని ఆమె కోరారు. ముఖ్యంగా మహిళలకు. రూ 2500, నూతన పెన్షన్ రూ 4000 వేలు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వంద రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం 100 రోజులకు రెండు మూడు రోజులే ఉందని ఆమె గుర్తు చేశారు. నూతన పెన్షన్ కోసం అనేకమంది ఎదురుచూస్తున్నారని ఆమె అన్నారు. ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులు తిరిగి మున్సిపల్ కార్యాలయంలో మళ్లీ వస్తున్నారని లబ్ధిదారులను సరైన సమయంలో గుర్తించి వారికి న్యాయం చేయాలన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ సరఫను అందిస్తామని చెప్పిన ప్రభుత్వం దరఖాస్తుల పేరిట కాలయాపన చేసిందన్నారు. ఇప్పుడు చాలామందికి 200 యూనిట్ల విద్యుత్ ఇంకా అందడం లేదన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16 వార్డులో పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా లక్ష్మి ప్రసన్న నగల్లో మిగిలిపోయిన రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

నవతెలంగాణ-చేగుంట



విద్యార్థులు సమయపాలన పాటించి, చక్కగా చదివి తల్లిదండ్రులు, గురువులకు గురుదక్షిణగా మంచి ఫలితాలు ఇవ్వాలని కరస్పాండెంట్ జి. చంద్రశేఖర్, డైరెక్టర్ లింగమూర్తిలు అన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం (ఫేర్వెల్ డే) 9వ తరగతి విద్యార్థులు మంగళవారం ఏర్పాటు చేశారు. విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు, అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, డైరెక్టర్లు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ సమయాన్ని వృథా చేసుకోకుండా ఇష్టపడి చదవాలన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పులబోయిన నాగరాజు లింగమూర్తి, రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ వివేకవర్ధన్, వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ఇన్చార్జీలు వెంకటలక్ష్మి, రజిని, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు..

హుస్నాబాద్‌లో నేడు మంత్రి పర్యటన

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గంలో బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 8 గంటలకు హుస్నాబాద్ లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద హుస్నాబాద్ టౌన్, మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన. మధ్యాహ్నం 12 గం.లకు కోహెడ మండల కేంద్రం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మధ్యాహ్నం 4 గం.లకు చిగురు మామిడి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు

చలో కథనబేరీకి తరలిన బిఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ లో చేపట్టిన కథనభేరి సభకు మంగళవారం హుస్నాబాద్ బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మండల అధ్యక్షుడు గంగం మధుసూదన్ రెడ్డి, మరద మాజీ సర్పంచ్ రాజేశ్వరి వెంకటేశం, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు అధికారులు చర్యలు



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

నారాయణరావుపేట మండల కేంద్రంలో దోమల తీవ్రత ఎక్కువగా ఉందని దీనివల్ల డెంగ్యూ వ్యాధి సోకే ప్రమాదం ఉందని కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి గౌటిబాబేష్ జిల్లా ఫైలేరియా అధికారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఫైలేరియా సిబ్బందిని పంపించి గ్రామంలో దోమల నివారణకు మురికి కాలువలలో దోమల మందును స్ప్రే చేయించారు. రెండు రోజుల పాటు గ్రామంలో ని అన్ని వీధులలో దోమల మందు స్ప్రే చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. స్పందించిన ఫైలేరియా జిల్లా అధికారికి, ఎంపీడీవో శ్రీరాములు గ్రామ కార్యదర్శి కిషన్ రావు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

అజ్జూ యాదవ్‌కు మంత్రి ఆశీస్సులు..



నవతెలంగాణ - చిన్నకోడూరు

మండల పరిధిలోని చెర్లంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అజ్జూ యాదవ్ తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం హైదారాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి పొన్నం తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించినట్టు అజ్జూ యాదవ్ తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు శానకొండ శ్రావణ్, రాకేశ్ ఆయన వెంట ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధి లోని ముస్త్యాల గ్రామం లో ఇటీవల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు పెద్దింటి కౌసల్య భర్త చంద్రమౌళి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం మృతుని కుటుంబానికి ఖర్చుల కోసం రూ.5 వేలు మీస పార్వతి ద్వారా పంపించగా మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి, అల్లిబిల్లి రాములు, మీస సత్యానారాయణ కుటుంబ సభ్యులకు అందజేశారు.

కేవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ -నంగునూరు

గత సంవత్సరం లాగే కేవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నంగునూరు మండలం అంక్షాపూర్,మగ్దుంపూర్, బద్దిపడగ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మహారాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ స్టేట్ ఇంచార్జ్ కల్వకుంట్ల వంశీధర్ రావు తన సొంత నిధులతో ఎగ్జామ్ ప్యాడ్స్,జామెంట్రీ బాక్స్, పెన్స్ లను తన ప్రతినిధుల ద్వారా అందజేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కేవీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి



మనోహర్ యాదవ్

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు మనోహర్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనకు మున్సిపల్ అధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, మోహన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో విజయం ఖాయం



నవతెలంగాణ- గజ్వేల్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయమని గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ చేసిన అభివృద్ధి తిరిగి అధికారాన్ని తీసుకొస్తుందన్నారు. తెలంగాణ ప్రాంతం తో పాటు గజ్వేల్ నియోజకవర్గం లో బిజెపి పార్టీకి మంచి ఓట్లు తీసుకొస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ లు ఒకటేనని ఆయన అన్నారు.

అభయజ్యోతి మానసిక వికలాంగులకు సహకారం



నవ తెలంగాణ - సిద్దిపేట

అభయజ్యోతి మానసిక వికలాంగుల విద్యాలయంలో విద్యార్థులకు అల్పాహారము, కిరాణా సామాను, బిస్కెట్ ప్యాకెట్స్‌ను ఓ దాత సహకారంతో అందించినట్టు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వాణి తెలిపారు. మంగళవారం పట్టణంలో ఆమె మాట్లాడుతూ ఒక దాత వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రామరాజు రావిచెట్టు హనుమాన్ గోశాలలో గోవులకు ఆహారంగా ఆకుకూరలు, కూరగాయలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింత రజిని, మర్యాల వీరేశం, మర్యాల హర్షిత, ఉపాధ్యాయుడు జోజి తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులను పూర్తి చేస్తాం

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

నవ తెలంగాణ-రాయపోల్



ప్రజాపాలనతోనే గ్రామాలు అభివృద్ధి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మంతూర్, అనాజీపూర్, కృష్ణసాగర్, కొత్తపల్లి, రాయపోల్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందు 2013 వరకు మిగిలిపోయిన అసంపూర్తి పనులు జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వివక్షతోటి కాంగ్రెస్ హయాంలో చేపట్టిన పనులను పూర్తి చేయకుండా వదిలేయడం జరిగిందని, వాటిని ప్రత్యేక నిధులు, ఉపాధి హామీ నిధులతో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పిటి సుధాకర్, ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి యాదగిరి, జీడిపల్లి జనార్దన్ రెడ్డి, డా చందు,శ్రీను, మల్లేశం,బండారు సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్,లక్ష్మా రెడ్డి, కిష్టా రెడ్డి, రాజిరెడ్డి, ముత్యంరెడ్డి, దుర్గాప్రసాద్, కరుణాకర్, శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి రెడ్డి, శశికాంత్, చెరుకు విజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మొద్దు

నవ తెలంగాణ - మిరుదొడ్డి



అందె జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, గుడ్ టచ్, బాడ్ టచ్, సామాజిక రుగ్మతల గురించి మిరుదొడ్డి ఎస్ఐ పరశరామ్, సిద్దిపేట షీ టీమ్ బృందం అవగాహన కల్పించింది. అనంతరం వారు మాట్లాడుతూ బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని తెలిపారు..విద్యార్థిని విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, సోషల్ మీడియా అవసరం మేరకే వాడుకోవాలని సూచించారు. టెక్నాలజీ కూడా మనిషికి చాలా అవసరమని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని సూచించారు. వేధింపులకు ఎవరైనా గురైతే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీ టీం నెంబర్ 8712667434 ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఫోన్ చేసిన వారు వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాములు, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సి బాలుర కళాశాల వసతి గృహాలను మంజూరు చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్

నవ తెలంగాణ - సిద్దిపేట



జిల్లాలోని హుస్నాబాద్, చేర్యాలలో ఎస్సి బాలుర కళాశాల వసతి గృహాలను మంజూరు చేయాలని, చేర్యాల లోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాన్ని ఎస్సి బాలుర వసతి గృహానికి కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ అధికారులను కోరారు. మంగళవారం జిల్లా షెడ్యూల్ సంక్షేమ అభివృద్ధి అధికారి కవిత కి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేశ్ తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 13 కళాశాలలు ఉన్నాయని, అందులో సుమారుగా 350 మంది ఎస్సీ విద్యార్థులు చదువుతున్నారని, అదేవిధంగా చేర్యాలలో 17 కళాశాలలు ఉన్నాయని, సుమారుగా 400కు పైగా ఎస్సి విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతాల్లో ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహాలు లేకపోవడం వల్ల ఎస్సీ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో అనేకసార్లు వినతులు అందజేశామని, వెంటనే పరిశీలించి హుస్నాబాద్, చేర్యాలలో ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహాన్ని మంజూరు చేయాలని కోరారు. చేర్యాలలో ఇంటిగ్రేటెడ్ భవనంలో గతంలో ఉన్న మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల ఖాళీ అయిందని, ఆ భవనమును చేర్యాల ఎస్సీ బాలుర వసతిగృహానికి కేటాయిస్తే, ఆ ప్రాంతంలో ఎక్కువ మంది విద్యార్థులకు హాస్టల్ వసతులు అందుబాటులో ఉంటాయని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాంబాబు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులచే స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎండీ. ముషరాత్, ఎంఈఓగా రుచిత, డిఇఓగా లక్ష్మి, కలెక్టర్‌గా భువనేశ్వరి, విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్‌తో పాటు ఉపాధ్యాయుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చేగుంట

చేగుంట పట్టణ కేంద్రం బ్రిలియంట్ ప్రైవేట్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు పాఠాలు బోధించారు. పాఠశాల కరస్పాండెంట్ డి. కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రణీత్, అఖిల్, గగన్ దీప్, హర్షిత్, స్వామి, అయోష, జై శ్వ ,తన్వి, అర్పుత్, రేవంత్, సాకేత్ ,యశ్వంత్, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. టీచర్లుగా మారిన వీరందరూ పాఠాలను చక్కగా బోధించారు. అనంతరం వారి అనుభవాలను తెలిపారు. బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణకుమార్ మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కలుగుతుందని, క్రమశిక్షణ అలవడుతుందని, బాధ్యతలు తెలుసుకుంటారని, దీనివల్ల ఎంతో నేర్చుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో చాందిని, పాండే, రాణి, మౌనిక, సిద్దేశ్వరి, అనిత, శిరీష, బాలమణి, చైతన్య, రాజు, డైరెక్టర్ హరీష్, సురేష్ కుమార్, పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని నెంబర్ వన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో డీఈవో గా దినేశ్, హెచ్ఎంగా లిఖిత, ఎంఈఓ గా ధనుష్, ఎంఎన్ ఒ గా భరత్, ఉపాధ్యాయులుగా హైందవి, అద్వైత, శివ సాయి, భరత్ లు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేణుక, ఉపాధ్యాయులు కవిత, అర్షియా, దుర్గా, ప్రకాశ్, శిరీష, దీప, విశాలి పాల్గొన్నారు.



లద్నూర్ సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులకు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలో సిసి రోడ్ల మరమ్మతుల కోసం మండల పరిషత్ నిధుల నుండి 3,50,000,సిడిఎఫ్ నిధుల నుండి 10 లక్షల రూపాయలు నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, రేబర్తి పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, మాజీ సర్పంచ్ జీడి కంటి సురేష్, తాజా మాజీ ఉపసర్పంచ్ బెడద కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు నందా శ్రీనివాస్, నాయకులు దండు సోమయ్య కాసర్ల కనకరాజు, అన్నోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ చట్టం తెచ్చిందే కాంగ్రెస్

మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేద ప్రజల కోసం సోనియా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చారని ఆయన తెలిపారు. ఉపాధి హామీ చట్టంపై ఫీల్డ్ అసిస్టెంట్లకు అధికారులు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం సిద్దిపేట డిఆర్డిఓ అడిషనల్ పిడి బాలకృష్ణ, డివిసి ప్రభాకర్, అబ్జర్వేర్ ఆరిఫ్, లు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ చట్టం పనుల వివరాలను లోపాలను క్షుణ్ణంగా పరిశీలించారు, మద్దూరు, దూల్మిట్ట మండలంలో 18 గ్రామాలు ఉండగా 15 గ్రామాలు సాయంత్రం 6 గంటల వరకు సామాజిక తనికి జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్య ,ఎస్ఆర్పి దేవేందర్, ఏపీవో పరుశురాం, డిఆర్పీలు పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు

సాదా సీదాగా సర్వసభ్య సమావేశం



నవ తెలంగాణ - కొమురవెల్లి

మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన కొమురవెల్లి సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సభలో పలు శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వ్యవసాయ శాఖ సమీక్షలో వరి పంటలో మోగి పురుగు ఉధృతికి రైతులకు సూచనలు చేస్తూ మండలంలో రైతుల అవసరం మేరకు ఫర్టిలైజర్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, రాబోవు ఎండాకాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి లింగంపల్లి కవిత, మండల ప్రత్యేక అధికారి సిడిపిఓ శారద, ఎంపీడీవో ఏ కుమారస్వామి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

కుటుంబ వ్యవస్థలో స్త్రీ పాత్ర గొప్పది

ప్రభుత్వ జిల్లా ఆస్పటల్ సూపర్డెంట్ సాయికిరణ్



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ జిల్లా హాస్పటల్లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో హాస్పిటల్ సూపరెంటెంట్ సాయికిరణ్ పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలను ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ ఇంకా ఆడపిల్లలు పుడుతుంటే కుటుంబంలో సంతోషం లేదు అంటున్న కుటుంబాలు ఎక్కువగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న సమాజంలో ఆడవాళ్లదే పైచేయిగా ఉన్నదన్నారు. ఆడపిల్లల్ని కూడా మగ పిల్లలతో సమానంగా పెంచి వారిని సమాజం గుర్తించే విధంగా తీర్చిదిద్దాలి అని ఆయన అన్నారు. కుటుంబంలో మహిళ బాధ్యతాయుతంగా ఉంటే ఆ కుటుంబం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంటుందన్నారు. డాక్టర్ త్రివేది మాట్లాడుతూ నేడు సమాజ అభివృద్ధిలో మహిళ ప్రథమ పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ శానిటేషన్ హెల్త్ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, పూర్వాధ్యక్షులు బాపురెడ్డి, జగదీశ్వర్, నరసింహారెడ్డి, హాస్పటల్ సిబ్బంది నరసింహులు వాసు, శాంతి కుమారి, పోచమని లక్ష్మీ, మేరీ శశికళ సిస్టర్స్ ఫార్మసిస్టులుపాల్గొన్నారు.

విజయ సంకల్ప సభకు బయలుదేరిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

హైదరాబాదులోని విజయ సంకల్ప సభ సమావేశానికి బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా నాయకత్వంలో విజయ సంకల్ప సభకు భారీ ఎత్తున తరలివెళు మన్నారు. మూడోసారి నరేంద్ర మోడీ గారిని ప్రధానమంత్రి చేయడానికి ఈ కార్యక్రమం నాంది కాబోతుందని పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని కంకణం కట్టుకున్నామన్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, లింగారెడ్డి, లక్ష్మణ్, కుమ్మరి నరసింహులు, దాయం నరేష్, గురుపాదం, బోళ్ల సత్యం, నరేష్ నాయక్, శ్రీనివాస్, నరేందర్, రాజు, యూత్ నాయకులు శేఖర్ రెడ్డి, విక్రమ్, సాయి కుమార్ చారి, నాగరాజు, సందీప్, సాయి చరణ్ తదితరులు బయలు దేరి వెళ్లారు.

ఇంటర్ పరీక్షల్లో ఒకరు గైర్హాజరు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదో రోజు జరిగిన ఇంటర్ పరీక్షలకు ఒకరు గైర్హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ తెలిపారు. మంగళవారం ద్వితీయ సంవత్సర విద్యార్థులు 143 మందికి గాను 142 మంది హాజరైనట్లు చెప్పారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. హాల్ టికెట్ లేని విద్యార్థులను పరీక్షా కేంద్రానికి అనుమతించమన్నారు..